## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగాయున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపుటి 6 సంచిక 37

వార్షిక చందా 575/-రూ॥

16 సెప్టెంబర్, 2021 క్రీ, శ. 16 తబూఖ్ 1400 హి, శ.

08 సఫర్ 1443 హి, ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِذَا سَمِعُوْا مَآ اُنْزِلَ اِلَی الرَّسُوْلِ
تَرٰۤی اَعْیُنَھُمْ تَفِیْضُ مِنَ الدَّمْعِ مِمَّا
عَرَفُوْا مِنَ الْحَقِّ ۚ یَقُوْلُوْنَ رَبَّنَاۤ اٰمَنَّا
فَاکْتُبْنَا مَعَ الشّٰھِدِیْنَ (المائدہ:84)

అనువాదం:ఈ ప్రవక్తపై అవతరింప జేసిన దానిని వారు విన్నప్పుడు, వారు సత్యమును గుర్తించినందులకు వారి కన్నులు కన్నీరు ప్రవహింపజేయును. వారు ఇట్లందురు. ఓ మా ప్రభువు! మేము విశ్వసించితిమి. కనుక మమ్ము సాక్ష్యమిచ్చు వారిలో వ్రాసుకొనుము.

( మాయిదా: 84).

మావన జీవితపు ముఖ్యోద్ధేశము, లక్ష్యము సన్మార్గముపై నడవడం. సన్మార్గంపై నడవాలనే బలమైన కోరిక ఉండాలి. ఆ విషయాన్నే "ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్అంత అలైహిం"లో తెలియజేయడమైనది.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

**దేవుని అభిమానం, అనుగ్రహం:-**

ప్రేమ ఎంత గొప్పదనగా, అది మనవుని గత జీవితాన్ని కాల్చి బూడిద చేసి, ఒక క్రొత్త మరియు పవిత్రమైన జీవితాన్ని అనుగ్రహిస్తుంది. ఫలితముగా అతడు గతంలో చూడని ఎన్నింటినో చూస్తుంటాడు. వినలేని ఎన్నింటినో వింటుంటాడు. మొత్తానికి మానవునికోసం దేవుడు దయానుగ్రహాపు లక్షణాలను కల్పించుకొని, మానవుడు వాటిని సాధించుకొని వాటి నుండి ప్రయోజనాలను పొందుటకు కూడ అల్లాహ్ మానవునికి శక్తి సామర్థ్యాలను అనుగ్రహించాడు. ఒకవేళ అతడు సామర్థ్యాలనుఅనుగ్రహించి, సామగ్రి అనుకూలతను ఏర్పర్చనిచో లేకా సామాగ్రి అనుకూలతను ఏర్పర్చి సామార్థ్యాలను అనుగ్రహించనిచో అది కూడ ఒక లోపంగానే భావించబడేది. కాని లేదు. అలా చేయబడలేదు. సామార్థ్యములను అనుగ్ర హించడం జరిగింది. సామాగ్రిని ఏర్పాటు చేయడం జరిగింది. ఒక విధముగా చూసినచో ఒకవైపు రొట్టెలకు కావలసిన పదార్థాలతో పాటు మరోవైపు కన్నులు, నాలుక, దంతాలు, జీర్ణాశయంలను ఏర్పాటు చేశాడు. ఆపై కాలేయం మరియు పొట్టను పనిచేయమని ఆదేశించాడు. ఆ పనులన్నింటిని పోషకఅహారమును తయారు చేయుటకు కొనసాగించాడు. ఒకవేళ కడుపులోకి ఏమి చేరనిచో గుండెకు రక్తం ఎలా చేరుతుంది?, మానవునికి కావలసిన కేలరీన్ ఎక్కడి నుండి తయారు అవుతాయి?.

ఆ విధముగానే అతడు ముందుగా అనుగ్రహించిన విషయమేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఇస్లాం వంటి సంపూర్ణమైన ధర్మముతో అవతరింపజేసి, ఆ తరువాత వారి (స)ని ప్రవక్తలకే నాయకుడిగా ప్రకటించారు. ఆపై పవిత్ర ఖుర్ఆన్ వంటి పరిపూర్ణమైన అత్యుత్తమ దైవ గ్రంథాన్ని అందించి, ఇక ప్రళయకాలం వరకు ఎలాంటి దైవ గ్రంథము అవతరించదని, మరెవరు కూడ మరి ఎలాంటి ధర్మ శాస్త్రము తీసుకరాలేరని తెలిపాడు. ఆ తరువాత ఆలోచన, విచారణ సామార్థ్యములను సృషించాడు. ఒకవేళ మనం వాటి ద్వారా పని తీసుకొనిచో, వాటి సహాయంతో దేవుని వైపు అడుగులు వేయనిచో ఇది ఎంతటి అలసత్వం, నిర్లక్ష్యం, కృతజ్ఞత రహితం అనబడుతుందో చూడండి.

**మానవ జీవిత ముఖోద్ధేశము:-**

అల్లాహ్ తాలా మొదటి అధ్యాయంలోనే మన కోసం ఏ స్థాయిలో, ఎంత గొప్పగా స్పష్టమైన అనుగ్రహపు మార్గంను తెల్పినాడో ఒక్కసారి ఆలోచించండి. ఆ అధ్యాయమునకు ఖాతముల్ కుతుబ్, మరియు ఉమ్ముల్ కితాబ్ అనే పేర్లు కూడ ఉన్నాయి. మానవ జీవిత ముఖ్యోద్దేశం ఏమిటో?, దానిని సాధించుటకు ఏ మార్గంను అనుసరించాలో కూడ ఎంతో స్పష్టముగా తెలియ జేయడమైనది. నిజానికి చూసినచో ఇయ్యాక నఅబుదు అనేది మానవ స్వభావపు ముఖ్యమైన ఆకాంక్ష మరియు అభిలాష. అది ఇయ్యాక నస్తయీన్ లేకుండా పూర్తి గావించబడదు. కాని ఇయ్యాక నఅబుదూను ఇయ్యాక నస్తయీన్ కంటే ముందు ప్రస్తావించి ఇక్కడ తెల్పిన విషయమేమనగా, అన్నిటి కంటే ముందు మానవునికి ఉన్నటు వంటి బలం, ధైర్యం, అర్థం చేసుకొను శక్తి వంటి వాటి ద్వారా దేవుని ప్రీతిని పొందునట్టి మార్గంలను అనుసరించుటకు తప్పకుండా ప్రయత్నించాలి, కృషి చేయాలి. దేవుడు అనుగ్రహించిన శక్తుల ద్వారా పూర్తి స్థాయిలో పనులను తీసుకొంటూ, ఆ తరువాత దేవుని నుండి ఆ కృషి పరిపూర్ణతకు చేరుటకు మరియు మంచి ప్రతిఫలము లభించడం కోసం దుఆ చేయాలి. మావన జీవితపు ముఖ్యోద్ధేశము, లక్ష్యము సన్మార్గముపై నడవడం. సన్మార్గంపై నడవాలనే బలమైన కోరిక ఉండాలి. ఆ విషయాన్నే ఈ అధ్యాయములో ఈ క్రింది పదాల రూపంలో తెలియజేయడమైనది. ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ సిరాతల్లజీన అన్అంత అలైహిం (ఫాతిహా:6,7) ఓ అల్లాహ్ మాకు సన్మార్గంను చూపించుము. అది కూడ నీవు అనుగ్రహంను కురిపించిన వారి మర్గంను మాత్రమే. ఈ దుఆ ప్రతి రోజు, ప్రతి నమాజ్‌లో, ప్రతి రకాత్‌లో చదవబడుతుంది. ఇంతగా పదే పదే చదవబడడమే దానికి ఉన్నటు వంటి ప్రాధాన్యతను మనకు తెల్పుతుంది. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 321, ప్రచురణ ఖాదియాన్ 20181).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

**జకాత్ చెల్లించు, కనికరంతో జీవించు మరియు దైవ మార్గంలో ఖర్చుచేయు ప్రాధాన్యత :-**

(1436) హజ్రత్ హకీం బిన్ హజామ్ రజి ఇలా ఉల్లెఖించారు. నేను ఒకసారి ఓ దైవ ప్రవక్త! మూర్ఖత్వపు కాలంలో నేను చేసిన పాపాలకు ఏ విధముగా పరిహారం చెల్లించానో ఆ విషయం మీకు కూడ తెలుసు. అనగా దానధర్మాలుచేయడం, బానిసలను విడిచిపెట్టడం, కనికరంతో వ్యహరించడం. అలా చేయడం వలన నాకు ఏమైన పుణ్యం కూడ లభిస్తుందా? అని అడిగాను. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. నీవు గతంలో చేసిన ఆ పుణ్య పనుల వలనే నేడు ఇస్లాం ధర్మములో చేరు భాగ్యము నీకు లభించినది.

(1443) హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. పిసినారి మరియు దాన ధర్మాలు చేయువారి ఉదాహరణ ఎద నుండి నడుము క్రింది భాగం వరకు ఇనుప చొక్కాలు ధరించినట్టి ఇద్దరు వ్యక్తులను పోలినట్లు ఉంటుంది. వారిలో ఖర్చు చేయువ్యక్తి ఏ విధముగానైతే ఖర్చు చేస్తుంటాడో అదే విధముగా అతని చొక్కా అతని శరీరంపై వ్యాపించుకుంటూ పోతుంది. (మరల ఇలా తెలిపారు) ఎంతగా అనగా, అతని చేతి వ్రేళ్ళను కప్పిపుచ్చుతుంది అదే విధముగా అతని పాదాల గుర్తులను చెరిపివేస్తుంది. పిసినారి ఏ సమయం లోనైతే ఖర్చు పెట్టకూడదని భావిస్తాడో అప్పుడే అతని ఆ ఇనుప చొక్కా అతని అవయవాలకు అతుక్కపోతుంది. అతడు దానిని డీలా చేయాలని చూసిన కూడ చేయలేక పోతుంటాడు.

(సహి బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఖిలాఫత్ కాలంను గూర్చి ప్రస్తావించ బడుతుంది. ఆ కాలంలో చేపట్టిన అనేక యుద్ధాలను గూర్చి తెలియజేస్తున్నాను. వాటిలో జందియా సాబూర్ అనే యుద్ధం ఒకటి. హజ్రత్ అబూ సబ్రత్ బిన్ రహం సాసాని నగరాలను జయించిన తరువాత వారు తమ సైన్యాన్ని తీసుకొని ముందుకు కదిలినారు. అలా వారు ముందుకు కదులుతూ జందియా సాబూర్ నగరానికి చేరుకున్నారు.

హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఒక నిగ్రోజాతికి చెందిన బానిస ఒక జాతితో ఫలాం ఫలాం రాయితీలను మీకు కల్పిస్తాము అని ఒప్పందం చేశారు. ఆ తరువాత వారితో యుద్ధం చేయడానికి ఇస్లామీయ సైన్యం వెళ్ళినప్పుడు వారు మాతో ఈ ఒప్పందం జరిగింది అని వారు ఆ విషయాన్ని ప్రస్తావించారు. సైన్యాధ్యాక్షుడు ఆ ఒప్పందాన్ని అంగీకరించుటకు కొంత సంశయాన్ని చూపాడు. ఈ విషయం హజ్రత్ ఉమర్ రజి సన్నిధిలో ప్రస్తావించబడింది. అందుకు వారు రజి ముసల్మానులు అబద్ధం పలుకకూడదు. వారు బానిసలే అయినా సరే అని హితోపదేశం చేశారు.

గత రెండు యుద్ధాల ఓటమిని గూర్చి తెలుసుకున్న ఈరాన్ చక్రవర్తి యజ్‌దజుర్ద్ తన రాజమందిరం నుండి పారిపోయి మరూ ప్రాంతంలో తలదాచుకున్నాడు. అబూ హనీఫా కథనం మేరకు దీనవరి ఖమ్‌లో తలదాచుకున్నాడు.

నిహావంద్ యుద్ధం కోసం హజ్రత్ నూఅమాన్ బిన్ ముఖ్రాన్‌ను ఎంపిక చేయు విషయమును గూర్చి తబ్రీలో నేను ముందుగా తెల్పినట్లుగా ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపారు. నిహావంద్ ఘటనలలో ఉన్న విషయమేమనగా, నూఅమాన్ బిన్ ముఖ్రాన్ కస్కర్ ప్రాంతానికి పన్నులు వసూలు చేయు అధికారిగా నిమించారు.

ఇస్లామీయ సైన్యమునకు నాయకత్వము అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బదులు అబ్దుల్లాహ్ బిన్ బుదేల్ బిన్ వర్ఖ ఖజాయీ నాయకత్వము వహించినట్లు బలాజరీ చరిత్రకారుడు వ్రాసెను. కాని తబ్రి చరిత్రకారుడు ఇట్లు వ్రాసెను. ఈ యుద్ధములో పాల్గొని ఒక ప్రక్క నున్న సైన్యమునకు కమాండర్‌గా వున్న కొందరు అబ్దుల్లాహ్ బిన్ బుదేల్ బిన్ వర్ఖతో కలిపి వేసారు. వాస్తవానికి అబ్దుల్లాహ్ బిన్ బుదేల్ హజ్రత్ కాలములో పిన్న వయస్కులు. సఫ్ఫీన్ యుద్ధములో వారు హతమైనప్పుడు వారి వయసు 24 సంIIలు మాత్రమే వుండెను.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 20 ఆగష్టు 2021, ( 20 జహూర్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఖిలాఫత్ కాలంను గూర్చి ప్రస్తావించ బడుతుంది. ఆ కాలంలో చేపట్టిన అనేక యుద్ధాలను గూర్చి తెలియజేస్తున్నాను. వాటిలో జందియా సాబూర్ అనే యుద్ధం ఒకటి. హజ్రత్ అబూ సబ్రత్ బిన్ రహం సాసాని నగరాలను జయించిన తరువాత వారు తమ సైన్యాన్ని తీసుకొని ముందుకు కదిలినారు. అలా వారు ముందుకు కదులుతూ జందియా సాబూర్ నగరానికి చేరుకున్నారు. ఖజకిస్తాన్‌లోని ఒక నగరం పేరు జందియా సాబూర్. మొత్తానికి వీరు ఉదయం, సాయంత్రం యుద్ధాలు చేస్తుండేవారు. ఇటు ముసల్మానులు కూడ వారికి తగినట్లుగానే వీరోచితముగా పోరాడేవారు. అంతలోనే ఒకరు ముసల్మానుల వైపు నుండి ఒకరు అభయాన్ని ఇచ్చినట్లుగా ప్రకటించారు. అందుకు కోటలో ఉన్నటు వంటి శత్రువులు వెంటనే కోట ద్వారాలు తెరిచారు. అంతకు ముందు మాత్రం వారు కోటలో దాక్కొని సమయం దొరికిన ప్రతిసారి ఒక్కసారిగా బయటికి దాఢి చేసి మళ్ళి కోటలోకి వెళ్ళిపోయేవారు. కాని ఈ అభయంను నిజానికి సైన్యాధ్యాక్షుడు గాకుండా ఒక సాధారణ ముసల్మానుడు ఇచ్చాడు. దానిని ఆసరాగా చేసుకొని వెంటనే కోట తలుపులు తెరిచారు. పశు వులను బయటికి తీసుకవచ్చారు. బాజారులు కూడ ప్రారంభించారు. పైగా ప్రజలు నలువైపుల తిరుగసాగారు. ఆ దృశ్యాన్ని చూసి ముసల్మానులు మీకు ఏమైంది? అని అడిగారు. అందుకు వారు మాకు మీ నుండి అభయం లభించినది అని సమాధానం ఇచ్చారు. కావున మేము ఆ అభయాన్ని అంగీకరించాము. ఆ అభయము మేము మీకు జిజియాను చెల్లిస్తాము, మీరు మాకు రక్షణ కల్పిసారు అనే నిబంధనమై ఇవ్వడం జరిగింది అని తెలిపారు. అందుకు ముసల్మానులు మీకు అభయం ఇవ్వడానికి మేము మీతో అలాంటి ఏ ఒప్పందము చేసుకోలేదు కదా! అని ఆశ్చర్యపోయారు. అందుకు వారు మేము అబద్ధం ఆడడం లేదు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ముసల్మానులు అసలు ఏం జరిగిందని వాస్తవాలను తెలుసుకోవడానికి ప్రయత్నించగా ముఖన్నిఫ్ అనే ఒక బానిస ముస్లిం ద్వారా ఈ పరిణామం చోటు చేసుకున్నదని తెలిసిపోయింది. ఈ విషయమును గూర్చి హజ్రత్ ఉమర్ రజిను సంప్రదించగా వారు రజి "అల్లాహ్ తాలా విధేయతకు చాలా ప్రాధాన్యతనిస్తాడు. కావున మీరు అది బానిసతో జరిగిన ఒప్పందమే అయినా ఆ ఒప్పందంను నెరవేర్చనంత వరకు మీఉ విధేయులు అనబడరు. కావున మీరు దానిని పూర్తి చేయుము. మీకు అనుమానం కల్గినచో వారికి కొంత కాలం అవకాశం ఇవ్వండి. వారి పట్ల సదుద్దేశముతో వ్యవహరించండి" అని మార్గదర్శకాలు పంపారు. అందువలన ముసల్మానులు ఒప్పందాన్ని బలపర్చుకొని అక్కడి నుండి తిరిగి వచ్చారు. ఈ యుద్ధం ఖజస్తాన్ విజయానికి చివరి యుద్ధమైనది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు కూడ ఇలాంటి సంఘటనలను ప్రస్తావించుతూ ఇలా వ్రాసారు: హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో ఒక నిగ్రోజాతికి చెందిన బానిస ఒక జాతితో ఫలాం ఫలాం రాయితీలను మీకు కల్పిస్తాము అని ఒప్పందం చేశారు. ఆ తరువాత వారితో యుద్ధం చేయడానికి ఇస్లామీయ సైన్యం వెళ్ళినప్పుడు వారు మాతో ఈ ఒప్పందం జరిగింది అని వారు ఆ విషయాన్ని ప్రస్తావించారు. సైన్యాధ్యాక్షుడు ఆ ఒప్పందాన్ని అంగీకరించుటకు కొంత సంశయాన్ని చూపాడు. ఈ విషయం హజ్రత్ ఉమర్ రజి సన్నిధిలో ప్రస్తావించబడింది. అందుకు వారు రజి ముసల్మానులు అబద్ధం పలుకకూడదు. వారు బానిసలే అయినా సరే అని హితోపదేశం చేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి కాలంలో ఒక శత్రుసైన్యం ఇరకాటంలో పడిపోయింది. ఇక వారికి ప్రాణాలపై ఆశ పోయింది. పైన తెల్పిన ఘటనకు చెందిన ఆంశంను ఇక్కడ వివరముగా వారు రజి తమ పదాలలో తెల్పినారు. ఇస్లామీయ సైన్యాధికారి బలవంతముగా మన కోటను జయించాలని చూస్తున్నాడు. ఒకవేళ వారు జయించినచో తమతో ఓటమిపాలైన ప్రజలతో వ్యవహరించినట్లుగానే వ్యవహరించబడును అని భావించసాగారు. ప్రతి ముసల్మానుడు విజయం మరియు సంధికి గల వ్యత్యాసాన్ని బాగుగా అర్థం చేసుకోగలడు. జయించినచో ఇస్లామీయ చట్టాల ప్రకారం పరిపాలన కొనసాగుతుంది. ఒప్పందం కుదుర్చుకున్నచో ప్రజలు నిబంధనలను తయారు చేసుకుంటారు, సాధ్యమైనంత మేరకు రెండవ పక్షం వారు హక్కులను కల్పించుకుంటారు. కావున సులువైన నిబంధనలతో సంధి కుదుర్చుకోవడానికి వారు అవకాశం కోసం ఎదురు చూడసాగారు. ఈ క్రమంలోనే

ఒక నిగ్రోజాతికి చెందిన ముసల్మానుడు ఒక చోట మంచి నీటిని నింపుచుండగా, శత్రువులు వారి వద్దకు చేరుకొని చూడు సోదరా! సంధి యుద్ధం కంటే మంచిదా? కాదా? అని అడిగారు. అందుకు వారు చాలా మంచిది అని సమాధానం ఇచ్చారు. ఆ నిగ్రో వ్యక్తి నిరక్ష్యరాస్యుడు. అప్పుడు శత్రు వర్గీయులు అలా అయినచో మరి మేము మా రాజ్యంలో స్వతంత్రముగా ఉంటాము, మీరు మమ్ములను ఏమి అనడకూడదు. మా ధనము మాకే చెందుతుంది, మీ ధనము మీకే చెందుతుంది అనే నిబంధనల మేరకు మనం సంధి చేసుకోవచ్చును కదా! అని అడిగారు. అందుకు ఆ నిగ్రో ముసల్మానుడు సరే అలాగే సంధి కుదుర్చుకుందాం అని సమాధానం ఇచ్చారు. ఫలితముగా శత్రువులు కోట ద్వారములు తెరిచారు.ఇస్లామీయ సైన్యం కోటలోకి ప్రవేశించగానే శత్రువర్గీయులు మీకు మాకు సంధి కుదిరింది అని చెప్పుకొచ్చారు. అందుకు ముసల్మానులు ఆశ్చర్యముతో సంధి ఒప్పందం ఎక్కడి జరిగింది?. ఏ సేనాధిపతితో జరిగింది? అని అడిగారు. అందుకు శత్రువర్గీయులు మీ సేనాధిపతి ఎవరో, ఎవరు కాదో మాకు తెలియదు. ఒక వ్యక్తి ఇక్కడ మంచినీటిని నింపుకుంటున్నాడు. అతనితో మేము చర్చించాము. అందుకు అతడు సుముఖతను చూపాడు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఇస్లామీయ సేనాధిపతి చూడండి, ఒక సేవకుడు ఇక్కడి నుండి బయటికి వెళ్ళాడు. కావున అతడిని పిలిచి ఏమి జరిగిందో అడుగండి. అని ఆదేశించారు. అప్పుడు ఆ నిగ్రోజాతి సేవకుడు ముందుకు వచ్చి ఆం నాతో వారు ఈ విషయాన్ని సంభాషించారు అని వివరణ ఇచ్చాడు. అందుకు ముసల్మానులు అతడు ఒక సేవకుడు, అతనికి ఒప్పందం చేసుకొను అధికారాన్ని ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించగా, అందుకు శత్రువులు " ఇతడు మీ నాయకుడా? కాదా? అనే విషయం మాకు తెలియదు కదా!. మేము మీకు అపరిచితులము. కావున బహుశా ఇతడే మీ సేనాధిపతి అని భావించాము అని సమాధానం ఇచ్చారు. తెలివి తేటలు చూపించారు. అందుకు ఆ సేనాధిపతి ఈ ఒప్పందాన్ని నేను ఆంగీకరించను కాని ఈ విషయంపై తుది తీర్మాణం కోసం హజ్రత్ ఉమర్ రజికు వ్రాసి పంపుచున్నాను అని చెప్పారు. ఈ లేఖ హజ్రత్ ఉమర్ రజికు తెలియగానే కమాండర్ ఇన్ చీఫ్ గాకుండా మరెవరికి కూడ ఎలాంటి ఒప్పందం చేసుకునే హక్కులేదని ముందుగా అందరి సమక్షంలో ప్రకటన చేయమని ఆదేశించారు. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో ఒక ముసల్మానుడు మాట ఇచ్చిన తరువాత అది చెల్లదని నేను చెప్పలేను. కావున ఆ నిగ్రో జాతి సేవకుడు చేసిన ఒప్పందానికి అనుగుణముగా మీరు నడుచుకోవలసి ఉంటుంది. ఇకపై నుండి కమాండర్ ఇన్ చీఫ్ యే ఇతర జాతుల వారితో ఒప్పందం చేసుకోగలడు. ఇతరులకు అర్హత లేదు.

హజ్రత్ ఉమర్ రజి ఈరాన్‌ను జయించారు. దానిని జయించవలసి ఎందుకు వచ్చింది? , ఏ పరిస్థితులు ఎదురైనాయి? వంటి ఆంశాలను గూర్చి ఈ విధముగా వారే తెలిపారు. ఇరాక్ మరియు అహ్వాజ్‌లతో కొనసాగుచున్న ఈ రక్తపాత యుద్ధాలు ఇక్కడే ముగిసిపోయినచో బాగుంటుంది. ఇకపై ఎలాంటి యుద్ధాలు చేయవలసిన అవసరం ఉండదు అని హజ్రత్ ఉమర్ రజి మనస్సులో ఒకకోరిక కల్గింది. శత్రువులు పదే పదే దాడులు చేస్తున్నారు. కావున శత్రువుల బలాన్ని తగ్గించడం కోసం, యుద్ధాలను అక్కడే అంతమొందించడం కోసం శత్రువును ఒక్కసారిగా అంతం చేయాలని నిశ్చయించుకున్నారు. హజ్రత్ ఉమర్ రజి అరబ్ మరియు ఈరానీయుల మధ్య ఒక ఆంటంకం ఏర్పడినచో బాగుండేది, మా వైపు వారు రాకుండా ఉండి, మేము వారి వైపు వెళ్ళకుండా ఉన్నచో ఎంత బాగుండునో, ఈ రక్త పాతమే జరుగదని పదే పదే అభిప్రాయాన్ని వెల్లడించేవారు. కాని ఈరానీయులు మాత్రం నిరంతరంగా యుద్ధ సన్నాహాలు చేసేవారు. అందుకని వారి రజి కోరిక నెరవేరలేక పోయింది. హిజ్రి 17వ సంవత్సరంలో యుద్ధమైదానాల నుండి ఇస్లామీయ సైన్యపు సేనాధిపతుల ఒక బృంధం హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి చేరుకున్నది. హజ్రత్ ఉమర్ రజి వారితో మనం జయించిన ప్రాంతాలలో ఎందుకు పదే పదే ఒప్పంద భంగం, తిరుగుబాటు చర్యలు కొనసాగుచున్నాయి అని ఆంశంపై చర్చించారు. అంతేగాకా ముసల్మానులు జయించిన ప్రాంత ప్రజలను బహుశా ఇబ్బందులకు గురిచేస్తున్నారు కావచ్చును. అందుకే వారు వాగ్ధాన భంగంతో పాటు తిరుగుబాటకు పాల్పడుచున్నారు అని ఒక అనుమానంను వ్యక్తపరిచారు. అందుకు ఆ బృంద సభ్యులు ఈ అనుమానంను ఖండించారు. అందుకు కారణం ముసల్మానులు కాదు. మాకు ఉన్న సమాచారం ప్రకారం ముసల్మానులు చాలా నిబద్ధతతో, సరైన విధముగా పరిపాలన కొనసాగిస్తున్నారు అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అలా కొనసాగినచో మరి ఎందుకు ఈ అల్లరులు, అలజడులు తలెత్తుతున్నాయి అని ప్రశ్నించారు. అందుకు ఇతర సైనాధిపతులు సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వలేక పోయారు. కాని అహ్నఫ్ బిన్ ఖైస్ మాత్రం ఓ అమీరుల్ మోమినీన్ నేను మీకు సరైన సమాచారంను అందిస్తాను వినండి అని వివరించారు. వాస్తవమేమనగా మీరు మమ్ములను ముందుకు వెళ్ళి యుద్ధాలు చేయకూడదని వారించారు. ఆపై జయించిన ప్రాంతాలలోనే పరిపాలన వ్యవహారాలను చక్కబెట్టగలరని ఆదేశించారు. కాని ఈరాన్ చక్రవర్తి ఇప్పటికి ప్రాణాలతోనే ఉన్నాడు. ఇప్పటికి చక్రవర్తిగానే కొనసాగుచున్నాడు. ఒక దేశంలో రెండు ప్రభుత్వాలు అధికారాన్ని చెలాయించలేవు . కావున ఈరానీయులు మనతో పోరాడుతూనే ఉంటారు. ఏది ఏమైనప్పటికి ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వాన్ని పడేయాలని చూస్తుంది. ఈరానీయులైనా ఉండాలి లేదా మనమైన ఉండాలి.  మీకు తెలిసిన మరొక విషయమేమనగా మనం వారి ఏ ప్రాంతాన్ని కూడ మన రాజ్యాన్ని విస్తరింప జేసుకోవడానికి జయించలేదు. శత్రువులే ముందుగా మనపై దాడికి దిగేవారు, కావున మనం ఆయా ప్రాంతాలను జయించాము. మనం ఎన్నడు ఏ కారణం లేకుండా మొదటగా యుద్ధం చేయలేదు. ఇలానే నడుచుకొమ్మని మీరు కూడ ఆదేశించారు. కావున శత్రువులు దాడులు చేసేవారు కావున తప్పని పరస్థితులలో యుద్ధం చేయవలసి వచ్చేది. ఫలితముగా ఆయా ప్రాంతాలను జయించేవారు. మొత్తానికి ఇక్కడ ఒక విషయం స్పష్టముగా తెలుస్తుంది. ముసల్మానులలో నుండి కొందరు మరియు ఇతర మతాలకు చెందిన కొందరు ఏ కారణం లేకుండా ముసల్మానులు యుద్ధం చేసేవారు అని ఆరోపణలు చేస్తుంటారు. కావున అలాంటి వారికి ఇక్కడ సమాధానం ఉన్నది. ఇస్లాంపై ఆరోపణలు చేయువారికి కూడ ఇందులో సమాధానం గలదు. ముసల్మానులు భూములను స్వాధీనపర్చుకోవడం కోసం, రాజ్యాలను ఏర్పాటు చేసుకోవడం కోసం యుద్ధాలు చేయలేదు. ముసల్మానులపై పదే పదే దాడులు జరుగుతున్న తరుణంలో శాంతి  భద్రతలను నెలకొల్పడం కోసం యుద్ధాలు చేసేవారు. ఫలితముగా విజయాలు కూడ లభించేవి. మొత్తానికి ఈ ఈరానీయ సైన్యాలు వారి చక్రవర్తి నుండి వస్తుంటాయి. కావున మీరు మాకు అనుమతి ఇవ్వనంత వరకు మరియు మేము ముందుకు వెళ్ళి ఈరానీయ సైన్యాలతో పోరాడి, వారి చక్రవర్తిని ఈరాన్ నుండి పారద్రోలనంత వరకు ఈ దాడులు ఇలాగే కొనసాగుతుంటాయి. అప్పుడే ఈరానీయులు మరల విజయం సాధిస్తామనే ఆలోచనలను వదిలివేస్తుంటారు, దాడులు చేయుడాన్ని మానుకుంటారు అని సమాధానం ఇచ్చారు. వాస్తవం కూడ అదే. హజ్రత్ ఉమర్ రజి ఆ సలహాను ఆమోదయోగ్యముగా భావించారు. ఆపై ఈరాన్ వ్యవహారంలో ముందుకు కదలనిదే వ్యవహారం చక్కబడదని, శాంతి భద్రతలు సుస్థిరం కావని, అనవసరముగా ముసల్మానుల రక్తం చిందించ వలసి వస్తుందని, యుద్ధాలు కొనసాగుతాయని గ్రహించారు. అయినా కూడ హజ్రత్ ఉమర్ రజి ఆ సలహాను ఒకటిన్నర నుండి రెండు సంవత్సరాల కాలం గడిచిన తరువాత కార్యరూపంలోకి తీసుకవచ్చారు. హిజ్రి 21వ సంవత్సరం, నిహావంద్ యుద్ధం కోసం అత్యంత శక్తి వంతమైన ఈరానీయ సైన్యంతో పోరాటం చేయుటకు ఇస్లామీయ సైన్యం ముందుకు కదిలింది. నిహావంద్  ప్రాంతంలో ఒక భీకర యుద్ధం జరిగింది. ఇరాక్ మురియు ఈరాన్ ప్రాంతాల మధ్య ముసల్మానులతో జరిగిన ఈ యుద్ధంలో లభించిన విజయాన్ని అన్నిటికంటే గొప్ప విజయముగా చెప్పుకోవడం జరుగుతుంది. ఇరాక్ మరియు ఈరాన్‌ల మధ్య ముసల్మానులతో జరిగిన మూడు యుద్ధాలను అత్యంత భయంకరమైన యుద్ధాలు చెప్పుకుంటారు. వాటిలో ఖాదిసియా, జలూలా మరియు నిహావంద్‌లు గలవు. చివరిలో జరిగిన నిహావంద్ యుద్ధం మరియు లభించిన విజయాన్నికి చాలా ప్రాముఖ్యత ఉన్నందున ముసల్మానులు ఆ విజయాన్ని అన్నిటి కంటే గొప్ప విజయముగా చెప్పుకొస్తుంటారు. మొదటి రెండు యుద్ధాలలో ఓటమిని చవి చూసిన ఈరానీయ సైనికులు పూర్తి బలంతో, శక్తి సామర్ధ్యాలతో నిహావంద్ యుద్ధంలో చివరి ప్రయత్నం చేసింది.

ఈ యుద్ధంను గూర్చిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. గత రెండు యుద్ధాల ఓటమిని గూర్చి తెలుసుకున్న ఈరాన్ చక్రవర్తి యజ్‌దజుర్ద్ తన రాజమందిరం నుండి పారిపోయి మరూ  ప్రాంతంలో తలదాచుకున్నాడు. అబూ హనీఫా కథనం మేరకు దీనవరి ఖమ్‌లో తలదాచుకున్నాడు. ఆపై ఎంతో త్వరితగతిలో ముసల్మానుల ఎదురించుటకు గోప్యముగా పెద్ద ఎత్తున  సైన్యాన్ని సిద్ధము చేసుకోవడం

ప్రారంభించాడు. అంతేగా ఖరాసాన్ నుండి సింధ్ ప్రాంతం వరకు ఉన్నటు వంటి తన సామ్రాజ్యంలో లేఖలు పంపి అందరిని ముసల్మానులకు వ్యతిరేకముగా పోరాడుటకు ఉత్సాహ పరిచాడు. ఫలితముగా నలువైపుల నుండి ఉత్సాహభరితులైన ఈరానీయ ప్రజలు నిహావంద్‌లో యుద్ధం కోసం ఏకమవడం ప్రారంభించారు. నిహావంద్ కూడ ఈరాన్ సామ్రాజ్యపు ఒక నగరం. ఇది కర్మాన్ షా నగరానికి తూర్పు దిశలో ఉంటుంది. హమ్దాన్ రాష్ట్ర రాజధాని నుండి సుమారు 70 కిలో మీటర్ల దూరం దక్షిన దిశలో ఉంటుంది. నిహావంద్ నగరం పూర్తిగా పర్వతాల మధ్యలో ఉన్నటు వంటి నగరం. హజ్రత్ సఅద్ రజి నిహావంద్‌లో సిద్ధమవుచున్న సైన్యంను గూర్చిన వివరాలను మదీనాలో ఉన్నటు వంటి హజ్రత్ ఉమర్ రజికు తెలియజేశారు. ఆ తరువాత కొన్ని రోజులకు హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ సఅద్ రజిను పదవి నుండి తప్పించారు. కావున హజ్రత్ సఅద్ రజికు మదీనా వెళ్ళుటకు అవకాశం లభించింది. అలా హజ్రత్ సఅద్ రజి హజ్రత్ ఉమర్‌కు అక్కడి పరిస్థితులన్నింటిని ఉన్నవి ఉన్నట్లుగా ముఖాముఖిగా వివరించారు. హజ్రత్ సఅద్‌ను పదవి నుండి తప్పించిన తరువాత ఆ పదవిని హజ్రత్ అమ్మార్ బిన్ యాసిర్ రజికు హజ్రత్ ఉమర్‌రజి కట్టబెట్టినారు. హజ్రత్ అమ్మార్ రజి కూడ ఈరానీయుల సైన్యంను గూర్చి వివరాలు సేకరిస్తూ హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి వెనువెంటనే పంపించేవారు. హ జ్రత్ ఉమర్ సలహా సమావేశాలను ఏర్పాటు చేశారు. ఆపై మెంబర్ పై నిలబడి ఒక ఉపన్యాసం చేశారు. అందులో ఈ విధముగా గలదు: ఓ అరబ్ జాతి ప్రజలారా! అల్లాహ్ తాలా ఇస్లాం ద్వారా మీకు సహాయ సహకారములు అందించారు. పరస్పర విభేదాల తరువాత అతడు మిమ్ములను ఐక్యముగా మార్చినాడు. ఆకలి దప్పికలతో అలమటిస్తున్న మిమ్మలను సంపన్నులుగా మార్చారు. ఏ మైదానంలో కూడ శత్రువులు మీతో పోరాడినా కూడ అతడు మీకు విజయాన్ని చేకూర్చినాడు. కావున మీరు ఎన్నడు మీ వైభవాన్ని కోల్పోరు, మీరు ఎన్నడు ఓడిపోరు. కాని నేడు దేవుని తేజస్సును కనుమరుగు చేయాలనే ఉద్దేశంతో షైతాన్ కొంత సైన్యాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఇది అమ్మార్ బిన్ యాసిర్ పంపిన లేఖ. కోమస్, తబ్రస్తాన్, నంబావంద్, జుర్జాన్, అస్ఫహాన్, ఖుమ్, హమ్‌దాన్, మోహైన్, సబ్జాన్‌లకు చెందిన ప్రజలు తమ చక్రవర్తి వద్ద ఏకం అవుచున్నారు. తద్వారా కూఫా మరియు బస్రాలలో ఉన్నటు వంటి మీ సోదరులను ఆయా ప్రాంతాల నుండి వెనుదిరిగి పంపించుటకు ప్రయత్నిస్తున్నారు. వారిని వారి ప్రాంతాల నుండి ఖాళీచేయించి అక్కడి నుండి మీపై దాడి చేయాలని ప్రయత్నిస్తున్నారు. కావున ఓ ప్రజలారా! ఈ విషయంలో మీరు నాకు ఒక సలహాను ఇవ్వండి. ఇది చాలా ముఖ్యమైన అంశం. మీరు చాలా విషయాలు చెప్పవలసిన సమయం కాదు. పరస్పరం విభేదించుకునే అభిప్రాయాలు తెల్పు సమయం కాదు. ఏది మంచిదో చాలా సంక్షిప్తముగా, సంపూర్ణముగా ఉండునట్టి సలహాను ఇవ్వండి. నేనే స్వయముగా ఒక సైన్యాన్ని తీసుకొని ఈరాన్‌కు వెళ్ళాలి అని అనుకుంటున్నాను. బస్రా మరియు కూఫాల మధ్యలోని ఒక అనువైన ప్రాంతంలో నివాసం ఏర్పాటు చేసుకొని మన సైన్యానికి సహాయ సహకారములు అందించాలని ప్రయత్నిస్తున్నాను. ఒకవేళ దేవుని దయ వలన మన ఈ యుద్ధంలో విజయం లభించినచో మన సైన్యాన్ని తీసుకొని శత్రువు ప్రాంతంలోకి ఇంకా ముందుకు వెళ్ళాలి అని నిర్ణయించుకున్నాను. హజ్రత్ ఉమర్ రజి ఉపన్యాసం పూర్తి అయినా తరువాత హజ్రత్ తల్హా బిన్ ఉబైదుల్లాహ్ నిలబడి, తషహ్హుద్ తరువాత ఈ విధముగా సలహా ఇచ్చారు. ఓ అమీరుల్ మోమినీన్! వివిధ వ్యవహారాల నిర్వాహన మీకు అవగాహనను పెంచాయి. మీకు ఉన్నటు వంటి అనుభవం మీకు చురుకుదనంను అనుగ్రహించాయి. మీకు తోచిన విధముగా నడుచుకోండి. మీరు తీసుకున్న నిర్ణయం మేరకు ఆచరించండి. మేము మీకు తోడుగా ఉన్నాము. మీకు మమ్ములను ఆదేశించండి, మేము మీ పట్ల విధేయతను చూపుతాము. మీరు మమ్ము పిలవండి, మేము మీ పిలుపుకు మీ వద్ద ఏకమైపోతాము. మీరు మమ్ములను పంపండి, మేము ప్రయాణం చేస్తాము. మీరు మమ్ములను మీతోపాటే తీసుకవెళ్ళాలనుకున్నచో మేము కూడ మీతో పాటే వస్తుంటాము. ఈ విషయంలో మీరే తుది నిర్ణయం తీసుకోండి, ఎందుకనగా మీరు పూర్తి అవగాహనను, అనుభవాన్ని కల్గినవారు. తల్హా ఈ సలహా ఇచ్చి కూర్చున్నారు. కాని హజ్రత్ ఉమర్ రజి సలహాలు తీసుకోవాలనుకుంటున్నారు. కావున ఓ ప్రజలారా! మీరు నాకు సలహాలు ఇవ్వండి ఎందుకనగా ఈ యుద్ధ ఫలితాలు చాలా కాలం వరకు ప్రభావం చూపును అని కోరసాగారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి నిలబడి ఇలా అన్నారు: ఓ అమీరుల్ మోమినీన్! నా సలహా ఏమిటనగా, మీరు సిరియా మరియు యమన్‌ల వైపు అక్కడి సైన్యాన్ని ఈరాన్‌వైపు బయలు దేరమని సందేశాన్ని పంపించండి. అదే విధముగా బస్రాలో ఉన్నటు వంటి సైన్యాన్నికూడ ఈరాన్ వైపు బయలుదేరమని సందేశాన్ని పంపించండి. మీరు కూడ హిజాజ్‌లో ఉన్నటు వంటి సైన్యాన్ని తీసుకొని కూఫా వైపు బయలు దేరండి. ఈ ప్రయత్నం ద్వారా శత్రువుల సైన్యం అధికముగా ఉన్నదనే ఆలోచనలు దూరమవుతాయి. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో జరుగు యుద్ధ ఫలితాలు నిజానికి కూడ చాలా కాలం వరకు ప్రభావం చూపుతాయి. కావున ఇందుకోసం మీ స్వంత నిర్ణయాలు మరియు మీ తోడు మీ మిత్రులకు చాలా అవసరం ఉంటాయి. అనగా అందరి కంటే ముందు వరుసలో మీరే ఉండాలి. హజ్రత్ ఉస్మాన్ రజి గారి ఈ సలహా సమావేశంలో ఉన్నటు వంటి అధికులకు ఆమోదయోగ్యమైనది. కావున అందరు ఇదే మంచి నిర్ణయం అని జవాబులు ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి మరల సలహా ఇవ్వండి అని కోరినారు. హజ్రత్ ఉస్మాన్ రజి సలహాను కూడ అమోదించలేదు. అందుకే మరల సలహా ఇవ్వండి అని కోరినారు. అప్పుడు హజ్రత్ అలీ రజి నిలబడి ఒక గొప్ప ఉపన్యాసం ఇచ్చారు. ఆపై ఈ సలహా ఇచ్చారు. అమీరుల్ మోమినీన్! మీరు ఒకవేళ సిరియా నుండి సైన్యాన్ని పిలిచినచో ఆ ప్రాంతాన్ని రోమ్‌లు ఆధీన పర్చుకుంటారు. ఒకవేళ యమన్ నుండి సైన్యాన్ని పిలిచినచో హబ్షా వారు ఆ ప్రాంతాన్ని ఆధీనపర్చుకుంటారు. ఒకవేళ మీరు స్వయము ఇక్కడి నుండి యుద్ధానికి బయలు దేరినచో దేశంలో ఉన్న నలుమూల నుండి అందరు యుద్ధం కోసం ముందుకు వస్తారు. కావున ఏ ఆపదను మీరు ఎదుర్కొనుటకు వెళ్ళుచున్నారో అంతకంటే పెద్ద ఆపద ఈ ప్రాంతంలో తలెత్తును. కావున మీరు బస్రాకు ఈ విధముగా ఆదేశాలు పంపించండి. హజ్రత్ అలీ రజి ఈ విధమైన సలహాను ఇచ్చారు. మొత్తం సైన్యాన్ని మూడు భాగాలుగా చేసి, ఒక భాగాన్ని ఆయా దేశంలో ముసల్మానులు ఉంటున్న ప్రాంతానికి రక్షణ కల్పించుటకు నియమించాలి. మరొక భాగాన్ని మనం జయించిన ప్రాంతంలో పర్యవేక్షణ కోసం నియమించాలి. ఎందుకనగా యుద్ధం జరుగుతున్న సమయంలో వీరు వాగ్దాన భంగం చేస్తూ తిరుగుబాటుకు ప్రయత్నించకుండా అడ్డుకోవచ్చును. మూడవ భాగంను కూఫాలో ఉన్న ముసల్మానులకు సహాయం కొరకు పంపించవచ్చును. అదే విధముగా కూఫా వారికి మొత్తం సైన్యంలోని ఒక భాగాన్ని అక్కడే ఉండి మిగిలిన రెండు భాగాలను శత్రువులతో పోరాడుటకు బయలు దేరమని ఆదేశాలు జారి చేయండి. అదే విధముగా సిరియా వారికి కూడ మొత్తం సైన్యంలో రెండు భాగాలు అక్కడే ఉండి ఒక భాగాన్ని శత్రువులతో పోరాడుటకు రమ్మని ఆదేశాలు పంపించండి. ఇలాంటి ఆదేశాలు అమ్మాన్ మరియు ఇతర దేశాలలో ఉన్న ఇతర అధికారులకు కూడ పంపించండి. మీరు స్వయముగా యుద్ధంలో పాల్గొనడం అంత మంచిది కాదు. ఎందుకనగా మీరు పాల్గొను యుద్ధంలో మీ స్థాన ఒక హారంలో ముత్యంను పొందుపర్చినట్లుగా ఉన్నది. ఒకవేళ ఆ హారం తెగిపోయినచో ముత్యం కూడ క్రిందపడిపోతుంది. ఆ తరువాత ఎన్నడు మరల హారముగా ఏకం చేయలేము. అంతేగాకా అరబ్ పాలకుడే స్వయముగా ఈ యుద్ధంలో పాల్గొంటున్నారని ఈరానీయులకు తెలిసినచో వారు పూర్తి శక్తి సామార్థ్యములను కూడగట్టుకొని యుద్ధంలో పాల్గొంటారు. అంతేగాకా మీరు ప్రస్తావించినట్లుగా శత్రువు సైన్యపు కదలికలను చూసినచో అల్లాహ్ తాలా మీ సైన్యపు కదలికల ముందు శత్రువు సైన్యపు కదలికలను చాలా అయిష్టపడును. అల్లాహ్ తాలా దేనినైతే అయిష్టపడుతాడో దానిని మార్చివేయుటకు చాల శక్తిని కల్గియున్నాడు. ఇకపోతే మీరు శత్రువు సైన్యపు సంఖ్యను ప్రస్తావించారు. కాని మనం గతంను చూసుకున్నచో మనం సంఖ్యా పరముగా కాకుండా దేవుని సహాయపు నమ్మకపుతో యుద్ధాలు చేశాము. అంతేగాకుండా మనకు లభించే విజయాలు, అపజయాలు సైన్యపు సంఖ్య హెచ్చుతగ్గులపై ఆధారపడి లేదు. ఇది దేవుని ధర్మమము. దీనిని దేవుడే ఉన్నత శిఖరస్థాయికి చేర్చినాడు. అతని సైన్యం ఇది. అతడే దీనికి సహాయమును అందించును. దేవదూతల ద్వారా ఈ సైన్యానికి చాలా సహాయమును అందించాడు. అందుకే ఈ సైన్యం ఈ ధర్మం ఈ స్థాయికి చేరుకున్నది. మనకు తోడుగా అల్లాహ్ తాలా వాగ్దానం ఉన్నది. అల్లాహ్ తాలా తన వాగ్దానంను తప్పకుండా నెరవేర్చును. తన సైన్యానికి సహాయంను అందించును. హజ్రత్ ఉమర్ రజి నీవు సరైన సలహాను ఇచ్చావు. ఒకవేళ నేను స్వయముగా ఇక్కడి నుండి బయలుదేరినచో ముసల్మాను లందరు యుద్ధం కోసం తండోపతండాలుగా ముందుకు వస్తారు. మరోవైపు ఈరానీయులు పూర్తి శక్తి

సామార్థ్యములతో తమ వారికి సహాయం కొరకు ముందుకు వస్తారు. ఆపై అరబ్ పాలకుడే ఈ యుద్ధంలో పాల్గొంటున్నందున ఒక వేళ యుద్ధంను జయించినచో పూర్తి అరబ్‌నే జయించినట్లు అవుతుందని భావిస్తుంటారు కావున నేను స్వయముగా పాల్గొనకపోవడం మంచింది. సరే అలా అయినచో మరి ఈ సైన్యానికి ఎవరిని సేనాధిపతిగా నియమించాలి? అనే విషయంపై మీరు నాకు సలహా ఇవ్వండి. ఆ వ్యక్తి గతంలో ఇరాక్ యుద్ధంలో పాల్గొన్న వాడై, అనుభవజ్ఞుడై ఉన్న వ్యక్తి పేరునే సూచించండి అని మరల కోరారు. అందుకు ప్రజలు హ్రజత్ ఉమర్ రజితో హుజూర్ ఈ విషయంలో మీరే అందరికంటే ఎక్కువ ఇరాక్ మరియు అక్కడి ప్రజలను గూర్చిన అవగాహన కల్గినవారు. అక్కడి ప్రజలు మీ వద్దకు బృందాలుగా వస్తుంటారు. వారిని అర్థంచేసుకునే, వారితో సంభాషించే అవకాశం మీకే అధికముగా లభించినది కావున మీరే ఎంపిక చేయండి అని సలహా ఇచ్చారు. అందుకు హ్రజత్ ఉమర్ రజి దృష్టి హ్రజత్ నూఅమాన్ బిన్ ముఖ్రిన్ పై పడింది. వారిని ఈ యుద్ధం కోసం సేనాధిపతిగా ఎంపిక చేశారు. వారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహోన్నతులై అనుచరులలో ఒకరు. మరొక కథనములో ఈవిధముగా గలదు . హ్రజత్ నూఅమాన్ మస్జిద్‌లో నమాజ్ సల్పుచుండా హ్రజత్ ఉమర్ రజి మస్జిద్‌లోకి ప్రవేశించారు. వారిని చూసి వారి వద్దకు చేరుకొని అక్కడే కూర్చిండిపోయారు. నూఅమాన్ నమాజ్‌ను ముగించిన తరువాత హ్రజత్ ఉమర్ రజి వారితో ఈ విధముగా అన్నారు: నేను మీకు ఒక బాధ్యతను అప్పగించాలనుకుంటున్నాను. అందుకు హ్రజత్ నూఅమాన్ రజి ఒకవేళ ఏదైన సైనిక చర్య అయినచో అందుకు నేను సిద్ధమేకాని ఒకవేళ పన్నులకు సంబంధించిన బాధ్యత అయినచో అందుకు నేను సిద్ధముగా లేను అని తెలిపారు. అందుకు హ్రజత్ ఉమర్ రజి పన్నుల బాధ్యత కాదు, సైనిక చర్యయే అని సమాధానం ఇచ్చారు. వాస్తవముగా చూసిన కూడ మనకు సరైనదిగా భావించు విషయము కూడ ఇదే. తబ్రీకి చెందిన ఆ కథనము ఇలా గలదు.

నిహావంద్ యుద్ధం కోసం హ్రజత్ నూఅమాన్ బిన్ ముఖ్రాన్‌ను ఎంపిక చేయు విషయమును గూర్చి తబ్రీలో నేను ముందుగా తెల్పినట్లుగా ఈ విధముగా పేర్కొనడం జరిగింది. ఇబ్నే ఇస్‌హాఖ్ ఇలా తెలిపారు. నిహావంద్ ఘటనలలో ఉన్న విషయమేమనగా, నూఅమాన్ బిన్ ముఖ్రాన్ కస్కర్ ప్రాంతానికి పన్నులు వసూలు చేయు అధికారిగా నిమించారు. వారు హ్రజత్ ఉమర్ రజికు ఈ విధముగా ఒక లేఖ వ్రాసారు. సఅద్ బిన్ అబీ వఖాస్ నాకు పన్నులు వసూలు చేయు పనికోసం నియమించాడు. కాని నాకు జిహాద్ చేయడమంటే చాలా ఇష్టం. జిహాద్ చేయాలనే కోరిక మరియు అభిలాష నాకు చాలా అధికముగా ఉన్నది. కావున నన్ను నిహావంద్‌లో జరుగుచున్న ఈ ప్రముఖ యుద్ధానికి పంపగలరు. మొత్తానికి ఈ అత్యంత ప్రధానమైన బాధ్యత హ్రజత్ నూఅమాన్ బిన్ ముఖ్రాన్‌కు అప్పగించడం జరిగింది. అలా వారు శత్రుసైన్యానితో పోరాడుటకు బయలుదేరినారు. వారు కూఫాలో ఉన్నప్పుడు హ్రజత్ ఉమర్ వారికి ఈ విధముగా ఒక లేఖ వ్రాసారు. ఈ లేఖ కూడ వారు మదీనాలో గాకుండా కూఫాలోనే ఉన్నారనే విషయాన్ని బలపరుస్తుంది. ఆ సమయంలో వారు ఈ లేఖను వ్రాసారు. లేఖను ఈ విధముగా ప్రారంభించారు. బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం. నూఅమాన్ బిన్ ముఖ్రాన్‌కు అస్సలాము అలైకుం. ఆ తరువాత మరల ఇలా వ్రాసారు. నేను దేవుని సంకీర్తనలు పాడుచున్నాను. అతడు తప్ప మరో ఆరాధ్యుడు లేదు. తరువాత వ్రాయునది ఏమనగా, నిహావంద్ నగరంలో ఈరానీయుల ఒక పెద్ద సైన్యం మీతో పోరాడుటకు సిద్ధముగా ఉన్నట్లు నాకు తెలిసింది. నా ఈ లేఖ నీకు అందగానే దేవుని ఆదేశం మరియు అతని సహాయ సహకారములతో మీరు మీతోటి ముసల్మానులతో కలసి బయలు దేరండి. కాని వారిని నడవడానికి ఇబ్బంధికరముగా ఉన్నటు వంటి పగుళ్ళు ఉన్నటు వంటి నేలపైకి తీసుకవెళ్ళకుము. వారి హక్కులను చెల్లించు విషయంలో ఏ లోటు రానివ్వకుము. ఒకవేళ వారిలో ఎవరైన కృతఘ్నుడైనచో వదిలివేయుము. అదే విధముగా ముసల్మానులను ఎలాంటి బురుద ప్రాంతాలకు తీసుకొని వెళ్ళకుము. ఎందుకనగా నాకు ఒక్కొక్క ముసల్మాను ఒక లక్ష దీనారుల కంటే ఎక్కువ విలువైన వారు. వస్సలాము అలైక.

ఈ ఆదేశం మేరకు హ్రజత్ నూఅమాన్ శత్రువు సైన్యంతో పోరాడుటకు బయలుదేరినారు. వారి సైన్యంలో చాలా ప్రసిద్ధి గాంచిన, వీరులైన ముసల్మానులు ఉన్నారు. ఉదా॥ హుజైఫా బిన్ యమాన్, ఇబ్నే ఉమర్, జరీర్ బిన్ అబ్దుల్లాహ్ బిజిలి. ముఘైరత్ బిన్ షోఅబ, అమ్రూ బిన్ మహ్ది కర్బ్, తలియా బిన్ ఖువైలద్ అస్ది, ఖైస్ బిన్ మఖ్సూ మురాద్ మొ॥ వారు గలరు. హ్రజత్ ఉమర్ రజి మరొక శాసనంను పంపించారు. అందులో ఒకవేళ హ్రజత్ నూఅమాన్ బిన్ ముఖ్రాన్ అమరులైనచో హుజైఫా బిన్ యమాన్ నాయకత్వం వహించును. వారి తరువాత జరీర్ బిన్ అబ్దుల్లాహ్ బిజిలి. వారి తరువాత ముఘైరహ్ బిన్ షోఅబ. ఒకవేళ వారు కూడ అరులైనచో అష్‌అస్ బిన్ ఖైస్ అ్నమూ బిన్ మహ్ది కర్బ్ నాయకత్వం వహించును. వారి తరువాత తలిహా బిన్ ఖువైలద్. వీరిని గూర్చి హ్రజత్ నూఅమాన్‌ను హ్రజత్ ఉమర్ రజి ఈ విధముగా వ్రాసారు. అమర్ బిన్ మహ్ది కర్బ్ మరియు తలియా బిన్ ఖువైలద్ ఇరువురు మీకు తోడుగా ఉన్నారు. వీరు ఇరువురు అరబ్‌లోనే పేరొందిన గుర్రపు స్వారి చేయువారు. వారితో యుద్ధంను గూర్చి సలహాలు తీసుకోగలవు. కాని వారిని ఏ పనికోసం అధికారులుగా నియమించకండి. మొత్తానికి అక్కడి నుండి ఇస్లామీయ సైన్యం బయలుదేరినది. హ్రజత్ నూఅమాన్ గూడచారుల ద్వారా నిహావంద్‌లో శత్రు సైన్యం ఉన్న ప్రాంతం వరకు దారి సులువుగా ఉన్నట్లుగా ఎలాంటి ఆటంకాలు లేని విషయంను తెలుసుకున్నారు. అంతకు ముందు లభించిన సమాచారం మేరకు శత్రవులు చాలా అధిక సంఖ్యలో ఉన్నారని తెలిసింది. చరిత్రకారులు ఈ సైన్యం 60వేల నుండి 1 లక్ష వరకు ఉంటుందని పేర్కొన్నారు. కాని బుఖారిలో ఉన్న ఒక కథనము ప్రకారం చూసుకున్నచో శత్రువుల సంఖ్య 40వేలు అని తెలుస్తుంది. అనగా ముందు తెల్పిన 60వేలు మరియు 1లక్ష అనేది కేవలం గొప్పగా వ్రాసుకున్నదే. బుఖారి ప్రకారం శత్రువుల సంఖ్య 40వేలు మాత్రమే. ఎవరో ఒకరిని చర్చించుటకు పంపాలని శత్రువులు భావించారు. అందుకు హ్రజత్ ముఘీరహ్‌తు బిన్ షోఅబ రాయబారిగా వెళ్ళారు. ఈరానీయులు ఎంతో వైభవముగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈరానీ సేనాధిపతి కిరీటంను ధరించి, బంగారు సింహాసంనపై కూర్చొని ఉన్నాడు. ద్వారపాలకులు కన్నులు మెరిమిట్లుగొను విధముగా ఆయుధాలు ధరించిఉన్నారు. అనువాదికులు అక్కడే ఉన్నారు. ఈరానీ సేనాధిపతి పాత పాటనే పాడడం మొదలు పెట్టాడు. అరబ్ ప్రజల గత లోపాలను, చెడు అలవాట్లను ఎత్తిచూపాడు. ఆపై ఇలా అన్నాడు. మీ దుర్గంధ శరీరాలను తగిలి మా బాణాలు అపవిత్రమైపోతాయనే ఆలోచనతోనే నేను నా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి సైనికులకు బాణాలు వేయండి అని ఆదేశించడం లేదు. నవూజ్ బిల్లాహ్. కావున ఒకవేళ ఇప్పుడు కూడ మీరు వెనుదిరిగి పోయినచో మేము మిమ్ములను విడిచి పెట్టెదము. లేనిచో యుద్ధ మైదానంలో మీ శవాలు కనిపిస్తుంటాయి. శత్రువుల ఈ హేవగింపు హెచ్చరికలతో ఏమి జరుగుతుంది?. హ్రజత్ ముఘీరహ్‌తు బిన్ షోఅబ వారిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ తరువాత అంతకు ముందు ఉన్న కాలం చెల్లిపోయింది. ఆం హ్రజత్‌సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణతో అరబ్ ప్రజల జీవనశైలియే మారిపోయింది. మొత్తానికి చర్చలు ఫలించలేదు. రెండు సైన్యాలు యుద్ధం కోసం సిద్ధమైపోయాయి. ఇస్లామీయ సైన్యానికి ముందు వరసలో హ్రజత్ నూఅమాన్ బిన్ ముఖ్రాన్ ఉన్నారు. వారికి కుడి, ఎడమల సైన్యపు బాధ్యతలు హుజైఫా బిన్ యమాన్ మరియు సువైద్ బిన్ ముఖ్రాన్ చేతిలో ఉన్నాయి. ముజర్రదహ్ సైన్యానికి ఖఅఖాఅ బిన్ అమర్ నాయకత్వం వహిస్తున్నారు. ముజర్రదాహ్ అనగా అశ్వధళంలో మొదటి వరుసలో ఉండే గుర్రపు సైన్యం. సైన్యాపు చివరి భాగానికి ముజాషిఆ నాయకత్వం వహిస్తున్నారు. పోరాటం ప్రారంభమైనది. కాని యుద్ధ మైదానం ముసల్మానుల కొరకు చాలా నష్టాన్ని కల్గించునట్లు ఉన్నది. ఎందుకనగా శత్రువులు ఖందఖములలో, కోటలలో, వారి వారి గృహాలలో సురక్షితముగా ఉన్నారు. ముసల్మానులు బాహిరంగ మైదానంలో ఉన్నారు. శత్రువులు తమకు అనుకూల సమయంను చూసుకొని ఒక్కసారిగా బయటికి వచ్చి మూకుమ్మడి దాఢి చేసేవారు. ఆ తరువాత తిరిగి తమ తమ గృహాలకు వెళ్ళి దాక్కునేవారు. శత్రువుల ఆయుధాలను చూసుకున్నచో ఒక కథకుడు ఈ విధముగా తెల్పుచున్నాడు. నేను ఒక చోటు నుండి వెళ్ళుచుండగా చూశాను. వారి ఆయుధాలు ఒక ఇనుప పర్వతంను పోలి ఉన్నాయి. ఆ పరిస్థితులను చూసి ఇస్లామీయ సేనాధిపతి నూఅమాన్ బిన్ ముఖ్రాన్ ఒక సలహా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆ సమావేశానికి సైన్యపు అనుభవాలు కల్గిన మరియు యుద్ధ వ్యూహాలు తెలిసిన వారిని ఆహ్వానించడం జరిగింది. వారిని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. శత్రువులు ఈ ఖంధకాలు మరియు కోటలు, వారి గృహాల వలన ఎంత సురక్షితముగా ఉన్నారో మీరు చూస్తున్నారు.

వారికి ఇష్టం వచ్చినప్పుడు బయటికి వస్తున్నారు. కావున వారికే వారే బయటికి వచ్చి యుద్ధం చేయనంత వరకు ముసల్మానులు వారితో సరిగా యుద్ధం చేయలేని పరిస్థితి గలదు. మరోవైపు శత్రువులకు సహాయక సైన్యం కూడ అందుతూనే ఉన్నది. ఇట్టి పరిస్థితులలో ముసల్మానులు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో మీరు కూడ చూస్తున్నారు. కావున ఇంకా ఆలస్యం చేయకుండా శత్రువులు తప్పకుండా బయటికి వచ్చి యుద్ధం చేయుటకు మనం ఏ విధానాన్ని అనుసరించాలి?. సేనాధిపతి మాటలను విన్న తరువాత వారిలో అందరి కంటే పెద్ద వయస్కులు అమర్ బిన్ సబీ ఇలా అన్నారు. శత్రువులు కోటలో తమను తాము బంధీలను చేసుకున్నారు. కావున ముట్టడి పోడిగించుక పోవును. ఈ ముట్టడి వలన ఇస్లామీయ సైన్యానికంటే శత్రువులకే ఎక్కువ నష్టం. కావున మీరు ఈ ముట్టడిని ఇలాగే కొనసాగనీయండి. ముట్టడిని ఇంకా కొనసాగించండి. వారిలో ఎవరైతే పోరాటం చేయుటకు ముందుకు వస్తారో వారితోనే యుద్ధం కొనసాగించండి. కాని హజ్రత్ అమర్ బిన్ సబీ గారి ఈ అభిప్రాయాన్ని ఎవరు అంగీకరించలేదు. ఆ తరువాత అమర్ బిన్ మహ్ది కర్బ్ ఇలా తెలిపారు. ఆందోళన చెందవలసిన, భయపడ వలసిన అవసరం ఏమిలేదు. పూర్తి సైన్యాన్ని తీసుకొని వెళ్ళి శత్రువులతో పోరాటం చేయాలి. కాని ఈ అభిప్రాయాన్ని కూడ ఖండించడం జరిగింది. అనుభవజ్ఞులు తెల్పిన ప్రకారం ఒకవేళ ముందుకు వెళ్ళి పోరాటం చేసినచో మనం మనుషులతో కాకుండా గోడలతో పోరాడవలసి వస్తుంది. ఈ గోడలు మన నుండి శత్రువులను కాపాడుతాయి. అనగా శత్రువులు కోటలలో దాక్కున్నారు. బహిరంగముగా ముందుకు రావడం లేదు. అప్పుడు తల్హా ఇలా తమ అభిప్రాయాన్ని తెలిపారు: నా దృష్టిలో ఈ ఇరువురి అభిప్రాయాలు సరికావు అనిపిస్తున్నవి. మనలో ఒక చిన్న బృందాన్ని శత్రువులకు సమీపంగా పంపించి వారిపై బాణాల వర్షం కురిపించి వారిలో యుద్ధ ఉత్సాహాన్ని రెచ్చగొట్టాలి. ఆ బృందాన్ని ఎదురించుటకు శత్రు సైన్యం బయటికి వస్తుంది. దానితో మనం పోరాడుదాం. ఆపై మనం నెమ్మది నెమ్మదిగా వెనుకకు కదలాలి. బహ్యాముగా మనం ఓటమికి గురైనట్లుగా నటించాలి. అప్పుడు శత్రువులు విజయ ఆకాంక్షతో బయటికి వస్తారు. అలా వారు బయటికి వచ్చి బహిరంగ ప్రదేశానికి చేరుకున్న తరువాత మనం వారిని నలువైపుల నుండి ముట్టడించి యుద్ధం చేయవచ్చును. హజ్రత్ నూఅమాన్ ఈ అభిప్రాయాన్ని అంగీకరిస్తూ, దీనిని క్రియాత్మకముగా ఆచరించమని ఆదేశాలు జారి చేశారు. వారు తలియా అభిప్రాయం మేరకు నడుచుకున్నారు. తరువాత తలియా ఊహించినట్లుగానే జరిగింది. ఖఅఖాఅ ఓటమిని నటిస్తూ వెనుకడుగా వేయసాగాడు. శత్రువులు విజయ ఆకాంక్షతో ముందుకు వస్తూ, వస్తూ పూర్తిగా కోటల నుండి బయటికి వచ్చారు. కేవలం కోట గుమ్మాల వద్ద రక్షణ కోసం ఉన్నటు వంటి సైనికులు, కాపాల కాస్తున్న సైనికులు మాత్రమే తమ సురక్షిత ప్రాంతాలలో ఉన్నారు. శత్రుసైన్యం తన సురక్షిత స్థావరం నుండి బయటికి వస్తూ వస్తూ ముసల్మానులకు ఎంత సమీపంలోకి వచ్చిందనగా, శత్రువుల బాణాల వలన కొందరు ముస్లిం సైనికులు గాయపడ్డారు. అయినా కూడ హజ్రత్ నూఅమాన్ సాధారణ యుద్ధానికి ఇంకా అనుమతించలేదు. హజ్రత్ నూఅమాన్ ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అమితాభిమానం గలవారు. కావున వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధ విధానంను అనుసరిస్తూ అనగా ఒకవేళ ఉదయం వేళ యుద్ధం ప్రారంభం కానిచో హుజూర్ (స) సాయంత్రం వేళ యుద్ధం ప్రారంభించేవారు. ఆ సమయంలో ఎండ ఉండదు, పైగా చల్లని గాలులు వీస్తుంటాయి. కొందరు ముసల్మానులు యుద్ధానికి చాలా ఉత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. శత్రువుల బాణాల వలన ఇస్లామీయ సైనికులలో కొందరు గాయపడడం వలన వారి ఉత్సాహం ఇంకా పెరిగిపోయింది. వారు సేనాధిపతి వద్దకు చేరుకొని అనుమతిని అడిగేవారు, కాని సేనాధిపతి కొంత సమయం సహనం పాటించుము అని సమాధానం ఇచ్చేవారు. హజ్రత్ ముఘీరహ్త్ బిన్ షోఅబ ఉద్రేకంలో ఇలా అన్నారు. ఒకవేళ నేను సేనాధిపతిని అయినచో యుద్ధానికి అనుమతిని ఇచ్చేవాడిని. అందుకు నూఅమాన్ ఇలా సమాధానం ఇచ్చారు. మరి కొంత సమయం సహనంను పాటించుము. మీరు సేనాధిపతిగా ఉన్నప్పుడు చాలా బాగుగా వ్యవహరించేవారని నాకు కూడ తెలుసును. కాని నేడు కూడ అల్లాహ్ తాలా నిన్నుగాని, నన్ను గాని అవమానపర్చడు అని అన్నారు. మీరు తొందరపడి సాధించాలనుకున్న దానిని మేము కొంత ఆలస్యముగా సాధించాలను కుంటున్నాను. మధ్యాహ్నం సమయం తరువాత సూర్యుడు తగ్గుముఖం పట్టగానే నూఅమాన్ గుర్రంపై స్వారి చేస్తూ సైన్యం నలుదిక్కుల పరిశీలించారు. ప్రతి జెండా ముందు నిలబడి ఎంతో ఉత్సాహ భరిత ప్రసంగాన్ని చేశారు. ఆపై ఎంతో బాధతో తమ అమరత్వం కోసం దుఆ చేశారు. ఆ పదాలను విన్న సైనికులు రోధించారు. ఆ తరువాత ఇలా అన్నారు. నేను మూడు సార్లు తక్బీరులు పలుకుతాను. ఆ తరువాత జెండాను ఎగరవేస్తాను. మొదటి సారి అందరు తమను తాము సిద్ధం చేసుకోండి. రెండవ తక్బీర్‌కు ఆయుధాలను సిద్ధం చేసుకోండి, శత్రువులపై దాఢి చేయుటకు పూర్తి స్థాయిలో సిద్ధముగా ఉండండి. మూడవ సారి తక్బీర్ పలుకూత జెండా ఎగరవేయడంతోనే నేను శత్రువులపై దాడి చేస్తాను. మీలో ప్రతి ఒక్కరు మీ ముందు ఉన్నటు వంటి శత్రుసైన్యంపై దాడికి పాల్పడండి. ఆ తరువాత వారు దుఆ చేశారు. ఓ అల్లాహ్!. నీ ధర్మానికి గౌరవాన్ని కల్పించుము. నీ దాసులకు సహాయం అందించుము. అందుకు ఫలితముగా నూఅమాన్‌కు అందరి కంటే ముందు అమరత్వంను ప్రసాదించుము. అనగా సేనాధిపతి దుఆ చేశారు. హజ్రత్ నూఅమాన్ మూడు సార్లు తక్బీర్లు పలకడంతోనే ముసల్మానులు శత్రువు సైన్యంపై పడిపోయారు. కథకుడు ఇలా తెలిపారు. ఆ రోజు సైనికులలో ఉన్న ఉత్సాహంను చూసినచో వారిలో ఏ ఒక్కరు కూడ విజయమో, వీరమరణమో అనే స్ఫూర్తి లేకుండా ఇంటికి తిరిగి వెళ్ళాలి అని కనిపించలేదు. నూఅమాన్ జెండా తీసుకొని శత్రుసైన్యంపై దూకారు. చూపరులకు జెండా కాకుండా ఏదో సింహం దాడి చేస్తున్నట్లుగా దృశ్యం కనిపించినది. మొత్తానికి ముసల్మానులు ఖడ్గాలు చేతపట్టుకొని మూకుమ్మడిగా దాఢికి దిగారు. మరోవైపు శత్రువులు కూడ బలంగా ఢీకొనుటకు సిద్ధముగా ఉన్నారు. ఇనుము ఇనుముతో తలపడడంతో భీకర శబ్దాలు రాసాగాయి. మైదానంలో రక్తం ఏరుగా ప్రవహించడం వలన ముసల్మానుల అశ్వధళ సైన్యం జారి క్రిందపడసాగింది. ఆ క్రమంలోనే హజ్రత్ నూఅమాన్ కూడ తీవ్రముగా గాయపడ్డారు. వారి గుర్రం కూడ జారిపడింది. అలా వారు నేలపై పడిపోయారు. వారుతమ తెల్లటి వస్త్రములు మరియు టోపి వలన చాలా స్పష్టముగా కనిపించ సాగారు. వారి సోదరుడు నయీం బిన్ ముఖ్రాన్ నూఅమాన్ బిన్ ముఖ్రాన్ క్రిందపడిపోవడాన్ని చూసి ఎంతో వేగంగా చురుకుగా పతాకమును క్రింద పడడానికి ముందే చేత పట్టుకున్నారు. ఆపై తన సోదరుడైన నూఅమాన్‌పై వస్త్రంను కప్పి ఆ పతాకమును హుజైఫా బిన్‌యమాన్‌కు అప్పగించారు. వారే నూఅమాన్ గారి ఉత్తరాధికారి. హజ్రత్ హుజైఫా నయీంనంను తీసుకొని హజ్రత్ నూఅమాన్ ఉన్నచోటుకు వచ్చారు. ఆ ప్రాంతంలో పతాకమును ఎగరవేశారు. హజ్రత్ ముఘైరహ్ వ్యూహం ప్రకారమే యుద్ధ ఫలితము వెలువడునంత వరకు నూఅమాన్ మరణ విషయాన్ని గోప్యముగా ఉంచారు. అఖ్బార్ అత్తవాల్‌లో ఈ విధముగా వ్రాసారు: హజ్రత్ నూఅమాన్ గాయపడి క్రిందపడిన సమయంలో వారి సోదరుడు వారిని తీసుకొని ఒక గుడారంలోకి తీసుకవెళ్ళారు. వారి దుస్తువులను స్వయముగా వారు ధరించి, వారి ఖడ్గమును చేతపట్టుకొని వారి గుర్రాన్ని అధిరోహించారు. ఫలితముగా అధికులు వీరే హజ్రత్ నూఅమాన్ అని భ్రాంతి చెందారు.

---

తబ్రీ చరిత్రకారుడు ఇట్లు వ్రాసెను. అతి సున్నితమైన దశలో అమీర్ ఆదేశము పట్ల విధేయత చూపిన మంచి ఉదాహరణను వ్రాశారు. తబ్రి చరిత్రకారుడు ఇట్లు వ్రాసెను. ఇది ఎటువంటి సున్నితమైన విషయమనగా ఇది అమీర్ ఆదేశము పట్ల విధేయతకు గొప్ప ఉదాహరణ. నూమాన్ హతమైనను ఒక్క వ్యక్తి కూడ యుద్ధమును వీడి తన వైపు దృష్టి సారించకుండా శత్రువుతో పోరాడాలని హజ్రత్ నూమాన్ ప్రకటించి యుండిరి. మాఖల్ ఇట్లనిరి. హజ్రత్ నూమాన్ పడిపోయినప్పుడు నేను వారి వద్దకు వచ్చితిని. కాని నాకు వారి ఆదేశము గుర్తుకు వచ్చినందున నేను తిరిగి వెనక్కి వెళ్ళి యుద్ధమును కొనసాగించాను. ఇలా యుద్ధము పగలు మొత్తం ఎంతో భీకరంగా జరిగినది. కాని రాత్రి కాగానే శత్రువు నిలబడలేక పోయెను. తద్వారా ముస్లిములు విజయము సాధించిరి, ఈరానీయుల పెద్ద పెద్ద నాయకులు హతమైరి. మాఖల్ ఇట్లనిరి. విజయము తర్వాత నేను హజ్రత్ నూమాన్ వద్దకు చేరుకుంటిని. ఇంకా వారు కొనఊపిరితో వుండిరి. కొంచెం శ్వాస తీసుకుంటుండిరి. నేను వారి ముఖమును నా నీటి సంచితో తూడ్చితిని. వారు నా పేరు అడిగి ముస్లిములు ఎలా వున్నారని అడిగిరి. మీకు అల్లాహ్ తఆలా తరపున విజయము, సహాయ శుభవార్త అందిస్తున్నానని నేను చెప్పితిని. వారిట్లనిరి. అల్‌హందులిల్లాహ్. ఉమర్‌కు సమాచారము పంపండి. యుద్ధ ఫలితము గురించి

హ్రజత్ ఉమర్ ఉత్కంఠగా ఎదురుచూస్తుండిరి. యుద్ధము జరిగే అనుమానమున్న రాత్రి మొత్తం హ్రజత్ ఉమర్ ఎంతో వ్యాకులతతో గడిపిరి. కథకుడు ఇట్లు తెలిపెను. ఆ బాధ వలన రాత్రి మొత్తం ప్రసవ వేదన పడుతున్న స్త్రీ వలె దుఆలో నిమగ్నమై వుండిరి. దూత విజయ సమాచారము తీసుకొని మదీనాకు చేరుకొనెను. హ్రజత్ ఉమర్ అల్‌హందిలిల్లాహ్ పలికి నూమాన్ క్షేమము గురించి అడిగిరి. దూత వారి మరణ వార్త వినిపించెను. కావున హ్రజత్ ఉమర్ చాలా బాధ పడిరి. తల పట్టుకొని రోధించసాగిరి. దూత ఇతర అమరుల పేర్లు వినిపించెను. ఓ అమీరుల్ ముమినీన్ ఇంకా అనేక ముస్లిములు అమరులైనారు. వారిని మీరు గుర్తు పట్టరు. రోధిస్తు హ్రజత్ ఉమర్ ఇట్లనిరి. వారిని ఉమర్ గుర్తు పట్టకున్నచో వారికి ఎలాంటి నష్టము లేదు. అల్లాహ్ తఆలాకు వారి గురించి తెలుసు. ముస్లిములలో కొందరు ప్రసిద్ధి గాంచిన వారు కాకున్నను అల్లాహ్ తఆలా వారికి అమరత్వము ప్రసాదించి వారిని గౌరవించెను. వారిని అల్లాహ్ గుర్తు పట్టును. ఉమర్ గుర్తు పట్టకున్నచో వారికేమి నష్టము లేదు. యుద్ధము తర్వాత ముస్లిములు హమజాన్ వరకు శత్రువులను వెంబడించిరి. దీనిని చూచిన తర్వాత ఈరానీయుల నాయకుడు ఖుస్రు షనూమ్ హమజాన్, రుస్తుగీ నగరముల తరపున ముస్లిములు ఆయా నగరములపై దాడి చేయకుండా వాగ్దానము పొంది సంధి కుదుర్చుకొనెను. ఇస్లామీయ సైన్యము నిహావంద్ నగరమును వశపరచుకొనెను. నిహావంద్ విజయము తమ ఫలితముల పరంగా చాలా ముఖ్యమైనది. దీని తర్వాత ఒక చోట గుమికూడి దాడి చేసే అవకాశము ఈరానీయులకు లభించలేదు. కావున ఈ ప్రాంతమును విజయముల విజయమని గుర్తు చేసుకునేవారు.

ఈరాన్‌పై దాడి చేయాలనే ప్రతిపాదన ఎలా వచ్చిందో ఇట్లు వ్రాయబడెను. ప్రవర్తనలపరంగా, చట్టపరంగా శత్రు దేశ శక్తిని పూర్తిగా అణచివేసేంత వరకు విశ్రాంతి తీసుకోకూడదనే వెసులుబాటు ముస్లిములకు వుండెను. ఎందుకనగా శత్రువు పదే పదే దాడులు చేస్తుండెను. కాని సానుభూతి కలిగి వున్న హ్రజత్ ఉమర్ మనసు మాత్రం మరింత రక్తపాతము ఇష్టము లేనందున దానిని ద్వేషిస్తుండెను. ఈరానీ ప్రభుత్వము మరిన్ని సైనిక దాడులు చేయకూడదని, ఈ యుద్ధముల పరంపర ఇంతటితో ఆగిపోవానలి దయాసాగరుని సల్లల్లాహు అలైహి వసల్లం నీజమైన ఈ సేవకుని హృదయపూర్వక కోరిక వుండెను. ఈ కోరికను హ్రజత్ ఉమర్ పదే పదే వెల్లడించడమే కాక ఈరాన్, ఇరాఖ్‌లో వున్న తమ సైనికులను తమంతట తామే దాడి చేయకూడదని గట్టిగా ఆదేశించియుండిరి. యుద్ధ మైదానము నుండి వచ్చిన వివేకుల ఒక బృందముతో చర్చించిన తర్వాత మరిన్ని దాడులు చేయకుండా వుండే పరిస్థితి లేదని వారొక నిర్ణయానికి వచ్చిరి. ఇది హిజ్రి 17వ సంవత్సరంలోని విషయము. అయినను వారు చాలా కాలము వరకు ముందుకు వెళ్లకూడదని ఆదేశించియుండిరి. ఇంతకుముందు చెప్పిన విధంగా ఇప్పుడు పరిస్థితులు ఇంకా సహనము పాటించుటకు అనుమతి ఇవ్వడం లేదు. ప్రతి సంవత్సరం యజ్‌దజర్ద్ సైన్యమును పంపి యుద్ధమును ప్రేరేపిస్తున్నట్లు హ్రజత్ ఉమర్ చూస్తుండిరి. అతడు తమ దేశములో వున్నంత వరకు తన పద్ధతిని మార్చుకోడని ప్రజలు వారితో విన్నవించుకొనిరి. ఇలా నిహావంద్ యుద్ధము ఈ విషయమును మరొక్కసారి ధృవీకరించెను. ఈ పరిస్థితుల వలన విధిలేక హిజ్రి 21 సం॥ తర్వాత మరింత ముందుకు వెళ్లాలని హ్రజత్ ఉమర్ అనుమతించిరి. మొత్తం ఈరాన్‌ను జయించాలని ప్రణాళిక రచించి కూఫాకు పంపించిరి. అది ఈ యుద్ధ కదలికల కొరకు సైనికుల గుడారముగా వుండెను. ఈరాన్‌లోని వివిధ ప్రాంతముల కొరకు హ్రజత్ ఉమర్ వివిధ సైనికాధికారులను నియమించిరి. స్వయంగా పతాకములు సిద్ధము చేయించి వారి కొరకు ఆయా పతాకములను పంపించిరి. ఖరాసాన్ జెండా అహ్నఫ్ బిన్ ఖైస్‌కు, అస్తఖర్ జెండా ఉస్మాన్ బిన్ అబూఆస్‌కు, సాబూర్ జెండా మజాశి బిన్ మస్‌వూద్‌కు, దారాబజ్రద్ జెండా సారియహ్ బిన్ జనీమ్‌కు, సజిస్తాన్ పతాకము ఆసిమ్ బిన్ అమర్‌కు, మక్రాన్ జెండా హకమ్ బిన్ అమర్‌కు, కర్మాన్ జెండా సుహైల్ బిన్ అదీకు ఇచ్చిరి.

ఆజర్ బాయిజాన్ విజయము ఒకరకు అత్బ బిన్ ఫర్‌ఖద్, బుకైర్ బిన్ అబ్దుల్లాహ్‌కు పతాకము పంపించి, ఇట్లు ఆదేశించిరి. ఆజర్ బాయిజాన్ మీద ఒకరు హల్వాన్‌కు కుడి వైపు నుండి దాడి చేయండి. మరొకు మౌసల్ ఎడమ వైపు నుండి దాడి చేయండి. అస్ఫహాన్ దాడి బాధ్యత అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్‌కు అప్పగించిరి.

అస్ఫహాన్ విజయము గురించి ఇట్లు వ్రాసి వున్నది. అస్ఫహాన్ యుద్ధము అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్‌కు అప్పగించబడెను. వారు నిహావంద్‌లో వుండగా అస్ఫహాన్ వైపు బయలుదేరాలని, ముందటి సైన్యములకు అబ్దుల్లాహ్ బిన్ వర్ఖ రీహాయిని కమాండర్‌గా నియమించాలని, ప్రక్కల నాయతక్వము అబ్దుల్లాహ్ బిన్ వర్ఖ అసదీకు, అస్మ బిన్ అబ్దుల్లాహ్‌కు అప్పగించమని హ్రజత్ ఉమర్ ఉత్తరము అందినది. అబ్దుల్లాహ్ బయలు దేరగా నగరము తర్వాత గ్రామాలలో ఈరానీ సైన్యాధికారి రాస్తుందార్ నాయకత్వములో వున్నటువంటి ఒక సైన్యముతో తలపడిరి. శత్రువు సైన్యములోని ముందటి సైన్యముకు ఒక అనుభవజ్ఞుడైన వృద్ధుడు షహర్ బిన్ జాజ్వియహ్ అధికారిగా వుండెను. అతడు తన సహచరులతో ముస్లిములను ఎదురించెను. తీవ్రమైన యుద్ధము జరిగినది. జాజ్వియహ్ ఒంటరిగా తలపడానలి సవాలు విసిరెను. తద్వారా అబ్దుల్లాహ్ వర్ఖ అతణ్ణి హతమార్చెను. భీకర యుద్ధము తర్వాత శత్రువు ఓటమికి గురై పారిపోయెను. సైన్యాధికారి రాస్తుందార్ స్వయంగా అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్‌తో సంధి కుదుర్చుకొనెను. ఇస్లామీయ సైన్యము నేరుగా అస్ఫహాన్ వైపు బయలు దేరెను. అది జే నామముతో గుర్తించబడేది. నగరమును చుట్టుముట్టిరి. ఒక రోజు నగర అధికారి ఫాజూసఫాన్ బయటికి వచ్చి ఇస్లామీయ సైన్యాధికారి అయిన అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్‌తో ఇట్లనెను. మన సైన్యములు యుద్ధము చేసే బదులు మనమిద్దరం పోటీపడుట మంచిది. ఎవరు పై చేయి సాధిస్తారో వారే విజయులుగా భావించబడును. అబ్దుల్లాహ్ ఈ ప్రతిపాదనను అంగీకరించి, మొదట నువ్వు దాడి చేస్తావా నేను చాయాలా అని అడిగిరి. ఫాజూసఫాన్ మొదట దాడి చేసెను. అబ్దుల్లాహ్ అతని ఎదుట నిలబడిరి. శత్రువు దాడి వలన వారి అశ్వపు పల్లకి తెగిపోయెను. అబ్దుల్లాహ్ అశ్వముపై కూర్చోవడానికి ఏమి లేకున్నను అలాగే గట్టిగా కూర్చొనిరి. దాడి చేయక ముందు అతణ్ణి తట్టుకో అని గద్దించిరి. ఫాజూసఫాన్ ఇట్లనెను. మీరు సంపూర్ణులు, వివేకవంతులు, వీరులైన వ్యక్తులు. నేను మీతో సంధి కుదుర్చుకొని నగరమును మీకు అప్పగిస్తున్నాను. కావున ఒప్పందము తర్వాత ముస్లిములు నగరమును వశపరచుకొనిరి. ఈ విజయము హిజ్రి 21వ సం॥లో లభించినట్లు తబ్రి ద్వారా తెలుస్తుంది.

ఇస్లామీయ సైన్యమునకు నాయకత్వము అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బదులు అబ్దుల్లాహ్ బిన్ బుదేల్ బిన్ వర్ఖ ఖజాయీ నాయకత్వము వహించినట్లు బలాజరీ చరిత్రకారుడు వ్రాసెను. కాని తబ్రి చరిత్రకారుడు ఇట్లు వ్రాసెను. ఈ యుద్ధములో పాల్గొని ఒక ప్రక్క నున్న సైన్యమునకు కమాండర్‌గా వున్న కొందరు అబ్దుల్లాహ్ బిన్ బుదేల్ బిన్ వర్ఖతో కలిపి వేసారు. వాస్తవానికి అబ్దుల్లాహ్ బిన్ బుదేల్ హ్రజత్ కాలములో పిన్న వయస్కులు. సఫ్ఫిన్ యుద్ధములో వారు హతమైనప్పుడు వారి వయసు 24 సం॥లు మాత్రమే వుండెను.

హమజాన్ తిరుగుబాటు మరల విజయము. నిహావంద్ తర్వాత ముస్లిములు హమజాన్‌ను జయించారు. కాని హమజాన్ వాసులు ఒప్పందమును భంగపరచి, ఆజర్ బాయిజాన్ నుండి సైనిక సహాయము పొంది సైన్యము సిద్ధము చేసుకొనిరి. నయీమ్ బిన్ మఖ్రిన్‌ను 12 వేల సైనికులతో అక్కడికి వెళ్లాలని హ్రజత్ ఉమర్ ఆదేశించిరి. ఒక భీకర యుద్ధము తర్వాత ముస్లిములు నగరమును జయించిరి. హ్రజత్ ఉమర్‌కు ఈ యుద్ధ పలితము గురించి చాలా ఆందోళన వుండెను. దూత విజయ శుభవార్త తీసుకొని వచ్చెను. అనంతరం హమజాన్‌లో మరొకిరిన తనకు బదులు నియమించి తాను సవ్యంగా ఖైదరే వైపు వెళ్లాలని అక్కడ వున్న సైన్యమును ఓడించి రేలో నివాసముండాలని హ్రజత్ ఉమర్ నయీమ్ ముఖ్రిన్‌ను ఆదేశించిరి. ఎందుకనగా ఈ నగరానికి ఈ ప్రాంతములో కేంద్ర స్థాయి కలిగి వుండెను. ఇంకా ఈ ప్రస్తావన కొనసాగును. ఇంకా హ్రజత్ ఉమర్ కాలములో సంభవించిన విజయముల గురించి ప్రస్తావన కొనసాగును. తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

ఇప్పుడు నేను కొందరు మృతుల గురించి ప్రస్తావింతును. జుమా నమాజ్ తర్వాత వారి జనాజ నమాజ్ చదివింతును. వీరిలో మొదటిది ముహమ్మద్ దయాన్తూను ఇండోనేషియా గారిది. 15 జూలై తేదీన 46 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వీరి భార్య ఇట్లు వ్రాసిరి. మృతులు ఒక అహ్మదియేతర కుటుంబములో జన్మించిరి. కాని బాల్యము నుండే మస్జిద్‌నకు వెళ్లే ఆసక్తి వుండెను. ఇతర పిల్లల కంటే భిన్నంగా వుండేవారు. చాలా చాలా సమయము మస్జిద్‌లో వుండుట, ఇస్లాం బోధనలు నేర్చుకొనుట, అల్లాహ్ తఆలాను స్మరించుట వారికి ఇష్టముండెను. తాము దైవ సామీప్యత పొందుటకు

ఇదంతా వారికి అల్లాహ్ తఆలా వరముగా వుండెను. గ్రామములో వారికి ఒక అహ్మదీ మిత్రుడువడెను. వీరు ఉన్నత పాఠశాలలో చదివేవారు. వారి మిత్రునితో వారికి జమాఅత్ గురించి తెలిసెను. మృతులు జమాఅత్ చలీద్, చీర్గూన్లఓ బైఅత్ చేసిరి. వారి తండ్రికి వారి బైఅత్ గురించి తెలియగా వారికి కోపము వచ్చి వారిని ఇంటి నుండి గెంటివేసిరి. ఎందుకనగా వారి కుమారుడు మార్గభ్రష్టుడైనాడని వారు భవించేవారు. వారి కొరకు ఇంటి తలుపు తెరువకపోయేది. బయట పడుకునేవారు. కొంత కాలము వరకు ఇలాగే నడిచెను. తర్వాత క్షమించిరి. ఇంటికి వెళ్లడం కూడ మొదలు పెట్టిరి. అనంతరం 1997 సం॥లో లోకల్ జమాఅత్ పదవిదారులు జామఅహ్‌కు వెళ్ళాలని వారికి సలహా ఇచ్చిరి. ఎందుకనగా వారు ముబల్లిఘ్ అగుటకు అర్హత కలిగి వున్నారని భావించిరి. ఇలా వారు జామిఅహ్‌లో ప్రవేశము పొందిరి. 2002వ సం॥లో జామిఅహ్ నుండి చదువు పూర్తి చేసుకొనిరి. వారిని మొదటిసారిగా జమాఅత్ జేనూపోంతువాలో నియమించబడెను. వారికి ప్రచారము పట్ల ఆసక్తి వుండెను. కావున వారు ప్రచారకులతో పాటు ప్రచారము కొరకు గ్రామాలకు వెళ్లేవారు. అల్లాహ్ కృపానుసారము వందలాది బైఅత్‌లు చేయించే అనుగ్రహము వారికి లభించినది. మిషన్ హౌజ్ నిర్మాణము మొదలైనప్పుడు వారు స్వయంగా కూడ పని చేసేవారు. అప్పుడు ఆ జమాఅత్‌లో అక్కడ మిషన్ హౌజ్ లేకుండెను. వారి భార్య ఇట్లు తెలిపెను. నాకింకా గుర్తున్నది. మేము చాలా సాదా గృహములో వుండేవారు. ఎంత సాదా అనగా అందులో ఎలాంటి సామాగ్రి లేకుండెను. ఇంట్లో వున్న మొత్తం పామాగ్రిలో ఒక కంబల్, ఒక మెత్త, ఒక చాప వుండెను. దానిపైనే పడుకునేవారము. భోజనము వండుకొనుటకు ఒక పాత్ర వుండగా దానిలోనే మేము తినేవారము. దానిలోనే వండేవారము, దానిలోనే నీరు మొదలగు పెట్టుకునేవారము. ఇంకా ఇట్లు తెలిపిరి. ప్రచార అధికారి సుయూతీ అజీజ్ గారు, రాష్ట్ర ముబల్లిఘ్ సైఫుల్లియోన్ గారు మా ఇంటికి వచ్చిరి. ఇంటి పరిస్థితని చూసి ఆశ్చర్యానికి లోనైరి. అనంతరం జమాఅత్ పోంతువా మిషన్ హౌజ్ నిర్మించాలని కేంద్రమునకు మనవి చేసెను. ఇలా అక్కడ మిసన్ హౌజ్ నిర్మించబడెను. అనంతరం అక్కడ మస్జిద్ కూడ నిర్మించబడెను. ఇతంకుముందు అక్కడ ముస్లిముల ఒక ఉమ్మడి మస్జిద్ వుండెను. అందులోనే వీరు నమాజ్ చదివేవారు. కాని వ్యతిరేకత వలన అక్కడ నమాజ్ చదవడం ఆపేసిరి. తర్వాత ఒక ఇంట్లో నమాజ్ చదివేవారు. మస్జిద్ నిర్మించదలచినా చాలా ఆటంకములు ఎదురగుతుండెను. మిస్త్రీలు పని చేయమని మొండికేసిరి. నిర్మాణము జరగనివ్వనని గ్రామ నాయకుడు కూడ బెదిరించెను. కాని ఎన్ని ఆటంకములు ఎదురైనను వీరు ధైర్యము కోల్పోలేదు. గట్టి సంకల్పముతో మస్జిద్ నిర్మిస్తుండిరి. కూలీలు రానిచో ఖుద్దామ్, అత్ఫాల్‌తో శ్రమదానం చేయించేవారు. సత్సంబంధములు వున్న కొందరు అహ్మదియేతర పిల్లలు కూడ పాల్గొనేవారు. ఇలా మస్జిద్ నిర్మించబడెను. వీరిట్లు తెలిపిరి. ఇట్లనిరి. జకార్తాలో వీరి నియామకం జరిగెను. అక్కడ కూడా చాలా వ్యతిరేకత వుండెను. కాని అక్కడ వరద వచ్చినప్పుడు వ్యతిరేకులైన అహ్మదియేతరులు సైతం ఆశ్రయము పొందుటకు మన మస్జిద్‌నకు రావడం మొదలు పెట్టిరి. రెండు సంవత్సరములు వరుసగా వరదా వచ్చెను. ప్రజలు మన మస్జిద్‌లోనే ఆశ్రయము పొందిరి. ఒక వైపు వ్యతిరేకిస్తుండేవారు, మరో వైపు ఆశ్రయము పొందుటకు వచ్చేవారు. అనంతరం సమస్య కొంత వరకు చల్బడెను. వీరి ఘనకార్యములలోని ఒక ముఖ్యమైన పని ఏమనగా వీరు ఇండోనేషియాలో రశ్రీనేడియో, ఇంటర్నెట్ ద్వారా జమాఅత్ సందేశము వర్తమాన ఖలీఫా ఖుత్బాల అనువాదము నేరుగా ప్రసారమగుటకు ఏర్పాట్లు చేయించిరి. అప్పుడు ఇక్కడ యుట్యూబ్ ద్వారా ఖుత్బా ప్రత్యక్ష ప్రసారము కావడం మొదలు కాలేదు. సారాంశమేమనగా వీరు జీవితాంతం చాలా శ్రమించారు. ఒక ఆదర్శనీయమైన ముబల్లిఘ్‌గా వుండిరి. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు ఐదుగురు పిల్లలున్నారు. అల్లాహ్ తఆలా వీరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!




స్థాయి అంతస్థులను పెంచుగాక! వీరి పుణ్యములను వీరి పిల్లలకు కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

రెండవ జనాజ రాకుమారి ఫర్హాన్ లతీఫ్ షికాగో, అమెరికా గారిది. కొంత కాలము క్రితం వీరు మృతి చెందిరి. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. మృతులు రాకుమారులు అబ్దుల్లతీఫ్ షహీద్ గారి మునిమనుమలు. (పడ్‌పోతా) మృతులు షికాగో జమాఅత్‌లో క్రియాశీలక సభ్యులుగా వుండిరి. అనుక్షణం సహాయము, సేవకు సిద్ధముగా వుండేవారు. ముఖముపై చిరునవ్వు ఉఁడేది. మొదట సలాం చేయుట వారి ప్రత్యేక లక్షణం. మస్జిద్‌లో ఏదైనా చిన్న లేదా పెద్ద పని వున్నను వెంటనే హాజరయ్యేవారు. సేవకు ఎల్లప్పుడు ముందుయ వరుసలో వుండేవారు. షికాగో జమాఅత్‌లో ఆడీటర్ బాధ్యతలను చాలా చక్కగా నిర్వహించేవారు. మృతులు వసియ్యత్ చేసి వుండిరి. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు చిన్న పిల్లలు, వృద్ధ తల్లిదండ్రులు వున్నారు. వీరి వయసు 45 సం॥లు వుండెను. అల్లాహ్ తఆలా వీరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! పిల్లలను కూడ జమాఅత్‌తో జోడించి వుంచుగాక!

మరో ప్రస్తావన మలిక్ ముబష్షిర్ అహ్మద్ లాహౌర్ గారిది. నవంబర్ 21వ తేదీన మృతి చెందారు. చాలా కాలమైనది కాని జనాజ చదివించబడలేదు. వీరి జనాజ చదివించాలని వీరి కుమారుడు వ్రాసెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులు, పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషకులు హజ్రత్ మౌలానా గులాం ఫరీద్ గారు రజియల్లాహు అన్‌హు కుమారులు వీరు. దావూద్ ఖైల్ జిల్లా మియానవాలీలో అమీర్ జమాఅత్‌తో పాటు హైద్రాబాద్‌లో వివిధ జమాఅత్ పదవులలో సేవలందించు అనుగ్రహము పొందిరి. పవిత్ర ఖుర్ఆన్ నిఘంటువును పూర్తి చేయు పనిలో పాల్గొను అవకాశము వీరికి లభించినది. ఖలీఫతుల్ మసీహ్రాబె మార్గదర్శనము మేరకు తండ్రి మలిక్ గులాం ఫరీద్ గారి మరణము తర్వాత తమ చిన్న సోదరులతో కలిసి దానిని వీరు రచించారు. అల్లాహ్ తఆలా వీరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక!

నేను చెప్పినట్లు జుమా నమాజ్ తర్వాత వీరందరి జనాజా నమాజ్ చదివింతును.

---ఖుత్బా సానియా---

అల్లాహ్‌తాల సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను ఖాతముల్ అన్బియా పదవిపై నియమించి, సంపూర్ణ, శాశ్వత ధర్మశాసనమైన పవిత్ర ఖుర్ఆన్ నొసంగి ప్రపంచము మొత్తమునకు కరుణామయునిగా చేసి పంపెను. ఫలితముగా ప్రకాశవంతమైన ఇస్లాం శిక్షణాకాంతులు ప్రపంచ అధిక భాగమును తన ఒడిలో చేర్చుకొనెను. హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత వారి ఉత్తరాధికారులు, ధర్మసంస్కర్తల ద్వారా సుమారు వెయ్యి సంవత్సరముల వరకు ఈ శాంతిభద్రతలనిచ్చు శిక్షణ ప్రజ్వలించెను, రానురాను ముస్లింలు పవిత్ర ఖుర్ఆన్ భోధనలను, ప్రవక్త పద్ధతులను విస్మరించి దుష్కార్యములలో మునిగిన ఫలితముగా, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి "ఇస్లాం నామ మాత్రముగా మిగులును, పవిత్ర ఖుర్ఆన్ పదాల రూపంలో నుండును, వైభవోపేతమైన మస్‌జిద్‌లు నిండియుండును కాని దార్శనికత లోపించును. వారి మత గురువులు, భూమిపై అధములుగా పరిగణింపబడుచుందురు, ఉపద్రవము, ద్రోహము వారి నుండే పుట్టి వారివైపే తిరిగిపోవును" (మిష్కాత్ కితాబుల్ ఇల్మ్) పూర్తయ్యెను.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

**సయ్యిదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్‌ను అడిగిన ప్రత్యేకమైన ప్రశ్నలకు హుజూర్ గారు ఇచ్చినటు వంటి ఎంతో వివరణాత్మకమైన సమాధానాలు.**

ప్రశ్న: హజ్రత్ ఆయిషా రజియల్లాహు అన్‌హా గారి వివాహం ఎన్ని సంవత్సరాల వయస్సులో జరిగింది?.

జవాబు: (పై ప్రశ్నకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా సమాధానం ఇచ్చారు.) ఆంc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తో హజ్రత్ ఆయిషా రజి వివాహం జరిగినప్పుడు హజ్రత్ ఆయిషా రజి వయస్సును గూర్చి చరిత్ర కారులు, హదీస్ మరియు ఖుర్‌ఆన్ విశ్లేషకుల గ్రంథాలలో చాలా భిన్నాభిప్రాయాలు గలవు. ఈ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నిఖా (కేవలం వివాహం) జరిగిన నాటికి హజ్రత్ ఆయిషా రజి వయస్సు 6 సంవత్సరాల నుండి 16 సంవత్సరాల మధ్యగా ఉన్నట్లు మరియు అప్పగింతల సమయం నాటికి 9 నుండి 19 సంవత్సరాల వయస్సు వరకు ఉన్నట్లుగా పొందుపర్చారు.

ఒకవేళ సిహా సిత్తా (ప్రముఖ 6 హదీస్ గ్రంథాలు) లోని కథనాలను చూసినచో అందులోని సహి బుఖారికి చెందిన ఒక కథనము మేరకు హజ్రత్ ఆయిషా రజికు నిఖా సమయంలో 6 సంవత్సరాల వయస్సు మరియు అప్పగింతల నాటికి 9 సంవత్సరాలు ఉన్నట్లుగా పేర్కొనడం జరిగింది. కావున ఒకవేళ ఈ కథనాలను వాటి ప్రామాణికాల ప్రకారం మరియు శోధనల ప్రకారం పరీక్షించి చూసినచో హజ్రత్ ఆయిషా రజి వయస్సు విషయంలో ఉల్లేఖించిన కథనలు సరికావని ప్రామాణికపు దిగువ స్థాయి కథనాలలో చేరుతాయని అర్థమవుతుంది.

ఈ ఆధారముగా చూసినచో సిహా సిత్తాలో పేర్కొనబడిన 21 కథనాలలో 14 కథనాలను హష్షామ్ బిన్ ఉర్వాయే ఉల్లేఖించారు. మిగిలిన కథనాలను అబూ ఉబైదహ్ మరియు అబూ సల్మా మరియు అస్వద్‌లు ఉల్లేఖించారు. ఆశ్చర్యకర విషయమేమనగా చారిత్రాత్మక మరియు జీవిత ఘట్టానికి చెందిన ఇంత ప్రాధాన్యత గల సంఘటనను ప్రముఖ అనుచరులలో ఎవరు కూడ ఉల్లేఖించలేదు.

హజ్రత్ ఆయిషా రజి గారి చిన్న వయస్సులో వివాహంను గూర్చి మొదటి సారిగా హిజ్రి 185వ సంవత్సరంలో చర్చకు వచ్చాయి. అప్పటి వరకు ఈ విషయంలో ఎక్కువ కథనాలను ప్రస్తావించిన కథకుడు హష్షామ్ మరియు ఉర్వా లు మృతి చెందారు. మరొక విషయమేమనగా, హష్షామ్ బిన్ ఉర్వాహ్ తమ జీవితంలో అధిక భాగం మదీనాలో జీవించారు. ఈ క్రమంలోనే మదీనాకు చెందిన ప్రముఖ హదీస్‌వేత్త ఇమాం మాలిక్ రహ్మ కూడ వారి (హష్షామ్ బిన్ ఉర్వాహ్) గారి గొప్ప శిష్యుడిగా చెలామని అయ్యారు. అయినా కూడ వారు రచించిన మోతా ఇమాం మాలిక్‌లో ఇలాంటి కథనానికి చెందిన ఎలాంటి ప్రస్తావనయే లేదు. తమ చివరి కాలంలో హష్షామ్ బిన్ ఉర్వాహ్ అంధుడైనారు. పైగా వారి జ్ఞాపకశక్తి కూడ తగ్గిపోయింది. (జరాహ్ మరియు తఅదీల్ అనుభవజ్ఞులు తెల్పిన ప్రకారం) వారికి అపోహలు మరియు మరిచిపోయే జబ్బులు ఆవహించాయి. వారు కూఫా చేరుకున్న తరువాత అక్కడ వారు మొదటి సారిగా ఈ కథనాన్ని ప్రస్తావించారు. ఎవరికైతే ఆ కథనాన్ని వారు వినిపించారో వారు కూడ హష్షామ్ బిన్ ఉర్వాహ్ మృతి చెందిన 40 సంవత్సరాల వరకు ఈ కథనాన్ని ఎవరికి తెలియజేయకుండా కాలాన్ని గడిపారు. ఆ తరువాత ఈ కథనాన్ని ప్రస్తావించడం జరిగింది. కాని అప్పటికే ఆ కథనాన్ని పరిశీలించి, పరిశోధించి బలపర్చు మరియు రద్దు చేయు అవకాశమే లేకుండా పోయింది.

కావున మదీనాలో జీవనం కొనసాగించినన్ని రోజులు హష్షామ్ ఈ కథనాన్ని తెలియజేయక పోవడం కాని వారి మరణం తరువాత చాలా సంవత్సరాలకు లిఖించబడు గ్రంథాలలో ఆ కథనాన్ని పొందుపర్చడం వంటివి ఆ కథనాన్ని అనుమానించునట్లుగా, సందేహించునట్లుగా చేస్తుంది. ఇక్కడ ఉన్నటు వంటి మరొక అవకాశమేమనగా, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కుటుంబ సభ్యులను ప్రత్యేకించి హజ్రత్ ఆయిషా రజిను గురి పెట్టడం కోసం ఈ కథనాన్ని అల్లినట్లుగా కూడ మనకు అర్థమవుతుంది. అంతేగాకా ఆంc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశంను చూసినచో తమ పవిత్ర సతీమణుల ద్వారా ధర్మాక పరిజ్ఞానంను నేర్చుకొమ్మని గలదు. కావున ఆరోపణలు చేయువారు "చిన్న వయస్సులో వారి వివాహం హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగింది. వివాహ సమయం నాటికి వారు తమ స్నేహితురాల్లతో ఆడుకుంటూనే ఉన్నారు. పైగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందే నాటికి ఇంకా వారు బాల్యంలోనే ఉన్నారు కావున వారితో ధార్మిక విద్యను ఎలా నేర్చుకోవాలి?" అని నిరూపించుటకు ఈ కథనాన్ని ప్రస్తావించవచ్చును.

అంతేగాకా ఈ కథనములను పొందుపర్చిన సహి బుఖారిలోనే హజ్రత్ ఆయిషా రజి వివాహంను గూర్చిన కథనాలు ఒకదానితో మరొకటి భిన్నంగా ఉన్నాయి. ఈ క్రమంలో చూసినచో ఒక కథనములో హజ్రత్ ఆయిషా రజి స్వయముగ ఈవిధముగా తెలిపారు. హజ్రత్ ఖదీజా రజి మృతి చెందిన 3 సంవత్సరాల తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమను వివాహం చేసుకున్నట్లు తెలిపారు. మరొక కథనములో హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేయుటకు మూడు సంవత్సరాల ముందు హజ్రత్ ఖదీజా రజి మృతి చెందారని, ఆ తరువాత సుమారు 2 సంవత్సరాలు లేదా ఇంచుమించు వరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురుచూశారని, ఆ తరువాత హజ్రత్ ఆయిషా రజితో వివాహం జరిగిందని తెలిపారు.

అహదీస్‌లను ఏకం చేయువారు ఎన్నో జాగ్రతలను పాటించి ఈ బాధ్యతను నెరవేర్చినప్పటికి ఈ కథనాలలో అంచనా ప్రాయమైన మరియు తప్పులతో కూడిన కథనాలు ఏకమైయ్యాయి. ఇందుకు గల కారణం ఈ హదీస్‌లను హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమ పదించిన 150 నుండి 200ల సంవత్సరాల తరువాత ఏకం చేయు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అప్పటి వరకు ముసల్మానులు ఎన్నో వర్గాలుగా విడిపోయారు. ప్రతి విషయంలో రకరకాల భిన్నాభిప్రాయాలు తలెత్తడం ప్రారంభమైయ్యాయి. కాని ఈ కాలపు న్యాయబద్ధుడు, ధర్మమూర్తి అయినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇతర వ్యవహారాలను చక్కదిద్దడంతో పటు ఈ సమస్యను కూడ ఎంతో చాతుర్యముగా పరిష్కరించారు. కావున హుజూర్ (అ) ఇలా తెల్పినారు: " నిజానికి మనం హదీస్‌లను చాలా గౌరవప్రదమైన దృష్టితో చూస్తుంటాము. కాని పవిత్ర ఖుర్‌ఆన్‌కు భిన్నమైన మరియు ఆంc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవ మర్యాధలకు భంగం కల్గించే హదీస్‌లను మనం ఎలా స్వీకరించగలము?. ఆ కాలంలో అహదీస్‌లను ఏకం చేశారు. నిజానికి వాటిని ఆలోచించి, పరిశీలించి పొందుపర్చినప్పటికి పూర్తి జాగ్రతలను తీసుకొని పొందుపర్చలేక పోయారు. అది హదీస్‌లను ఏకం చేయు కాలం. కాని ఇది మాత్రం వాటిని పరిశీలన దృష్టితో చూచునట్టి కాలం." (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 471,472, ఎడిషన్ 1984).

హజ్రత్ ఆయిషా రజి వయస్సు విషయంను మనం మరొక కోణంలో చూసినచో చారిత్రాత్మక మరియు జీవిత ఘట్టపు గ్రంథాల ద్వారా మనకు తెలియు విషయమేమనగా, హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి గారి నలుగురు సంతానం (హజ్రత్ అబ్దుల్లాహ్, హజ్రత్ అస్మా, హజ్రత్ అబ్దుర్రహ్మాన్, హజ్రత్ ఆయిషా ) హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ ప్రవక్తగా ప్రకటన చేయడానికి ముందే జన్మించారు. జీవిత చరిత్రను సంకలనం చేసిన

| **పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు** | **ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171).** |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| **పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలు** | **ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

చరిత్రకారులు ప్రారంభపు కాలపు ముసల్మానుల పట్టికలో హజ్రత్ ఆయిషా రజి పేరును కూడ లిఖించారు. ఒకవేళ హజ్రత్ ఆయిషా రజి దైవ ప్రవక్త ప్రకటన తరువాత 5 సంవత్సరాలకు జన్మించినచో ప్రారంభకాలపు ముసల్మానుల పేర్లలో వీరి పేరును ఎలా లిఖించగలిగారు?.

చరిత్రకారులు ఈ విధముగా వ్రాసారు. హజ్రత్ అస్మా రజి హజ్రత్ ఆయిషా రజి కంటే 10 సంవత్సరాల పెద్దది. హిజ్రత్ నాటికి హజ్రత్ అస్మా రజి వయస్సు 27 సంవత్సరాలు. ఈ ప్రకారంగా చూసుకున్నా కూడ హజ్రత్ ఆయిషా రజి దైవ ప్రవక్త ప్రకటన కంటే నాలుగు సంవత్సరాల ముందు జన్మించినట్లుగా అర్థమవుతుంది. ఒకవేళ వారి నిఖా హిజ్రత్ కంటే 3 సంవత్సరాల ముందు జరిగినచో అప్పటికి వారి వయస్సు 14 సంవత్సరాలు ఉంటుంది.

ఉహద్ యుద్ధం హిజ్రి 2వ సంవత్సరంలో జరిగింది. ఈ యుద్ధంను గూర్చి బుఖరి కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఆయిషా రజి బిన్ అబూబకర్ మరియు హజ్రత్ ఉమ్మే సల్మా రజి నీళ్ళు నిండిన తోళ్ళ సంచులను తమ వీపుల మీద మోసుకొచ్చి ముసల్మానులకు నీళ్ళు త్రాగించేవారు. ఒకవేళ హజ్రత్ ఆయిషా రజి వయస్సు నిజముగా చిన్న వయస్సు అయినచో మరి వారు ఎలా తమ వీపుపై మంచినీళ్ళ సంచులను మోసుకొచ్చి పరుగు పరుగున యుద్ధ మైదానంలో గాయపడిన ముసల్మానులకు మంచినీళ్ళు త్రాగించేవారు?. కావున ఈ కథనము ద్వారా కూడ తెలిసినదేమనగా, హిజ్రి 2వ సంవత్సరం నాటికి వారి వయస్సు తప్పకుండా యుద్ధ మైదానంలో భారమైన పనులు చేయుటకు అర్హత కల్గిన వయస్సు వారికి ఉన్నదని అర్థమవుతుంది.

ఇస్లామీయ చారిత్రక గ్రంథాలలో మరొక వాస్తవము కూడ పొందు పర్చబడింది. అనగా హజ్రత్ ఆయిషా రజి గారి వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కాక ముందు జుబైర్ బిన్ ముత్అమ్‌తో పెళ్ళి సంబంధం కుదిరింది. కావున వారి పెళ్ళి సంబంధం కుదిరిన విషయం కూడ ఆ సమయం నాటికి వారిది చిన్న వయస్సు కాదని తెలుపుతుంది. ప్రత్యేకించి ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషా రజిను వివాహం చేసుకోవాలనుకునే విషయం హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి కు తెలిసేనాటికి హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి జుబైర్ బిన్ ముత్అమ్‌ను హజ్రత్ ఆయిషా రజి అప్పగింతల విషయమై ప్రస్తావించగా వారు తిరస్కరించారు. కావున ఆ సంబంధం అక్కడే తెగిపోయింది. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో హజ్రత్ ఆయిషా రజి నిఖా జరిగింది. హజ్రత్ అబూబకర్ సిద్దీఖ్ రజి జుబైర్ బిన్ ముత్అమ్‌తో అప్పగింతల కార్యక్రమమును గూర్చి అడగడం కూడ ఆ సమయంలో హజ్రత్ ఆయిషా రజికు 6 సంవత్సరాల వయస్సే ఉండేదికాదని నిరూపించబడుతుంది. అనగా ఆ సమయం వరకు వారి వయస్సు వివాహంనకు అనుకూలమైన వయస్సు అనే తెలుస్తుంది.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు తమ పరిశోధన తరువాత హజ్రత్ ఆయిషా రజి వయస్సును గూర్చి తెల్పునట్టి కథనాలను పరిశీలన దృష్టితో చూసిన తరువాత వారు ఒక ఫలితానికి చేరుకున్నారు. ఆ ఫలితము ప్రకారం వారు రజి హజ్రత్ ఆయిషా రజి వివాహం చేసుకొను సమయానికి వారి వయస్సు 13 నుండి 14 సంవత్సరాలు ఉంటుందని నిర్ధారించారు. ఇదే సరైన వయస్సు. ఈ విధముగా చూసినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునాటి హజ్రత్ ఆయిషా రజి వయస్సు 21 లేదా 22 సంవత్సరాలు ఉంటుంది. ఈ వయస్సు ధార్మిక పరిజ్ఞానంను నేర్చుకోవడానికి మరియు ఇతరులకు నేర్పించడానికి చాల అనుకూలమైన వయస్సుగా పరిగణించబడుతుంది.

ఈ కాలపు న్యాయవేత్త, ధర్మమూర్తి సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హజ్రత్ ఆయిషా రజి వివాహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో జరిగినప్పుడు వారి వయస్సు 9 సంవత్సరాలు అని తెల్పునట్టి కథనాన్ని పూర్తిగా ఖండించారు. ఈ క్రమంలోనే ఒక ఇస్లాం శత్రువు ఫాద్రి ఫతహ్ మసీహ్ ఆరోపణకు సమాధానంను ఇస్తూ హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " మీరు హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజియల్లాహ్ అన్హాను గూర్చి ప్రస్తావించుతూ 9 సంవత్సరాల వయస్సులో వివాహం చేసుకున్నారని వ్రాసారు. కాని గుర్తుంచుకోవలసిన దేమనగా, ముందుగా ఎక్కడ కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 9 సంవత్సరాలు అని తెల్పినట్లు లేదు. ఇందు కోసం ఎలాంటి దైవవాణి అవతరించలేదు. ఖచ్చితముగా 9 సంవత్సరాల వయస్సే అని ఎలాంటి నిరంతర సువార్త వాణులు కూడ అందలేదు. కేవలం ఒకే ఒక కథకుడు ఈ విషయాన్ని ప్రస్తావించాడు."

(నూరుల్ ఖుర్‌ఆన్ సంఖ్య 2, రూహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 377).

అదే విధముగా మరొక చోట హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: (వివాహం నాటికి) "హజ్రత్ ఆయిషా రజి వయస్సు 9 సంవత్సరాలు అనడం తల తోక లేని వాక్యాలు. హదీస్‌ల ద్వారా గాని పవిత్ర ఖుర్‌ఆన్ ద్వారా గాని నిరూపించబడలేదు." (ఆర్యధర్మ్,రూహాని ఖజాయిన్ సంపుటి 10, పుట 64).

కావున సారాంశమేమనగా, హజ్రత్ ఆయిషా రజికు వివాహం నాటికి కేవలం 9 సంవత్సరాల వయస్సు మాత్రమే అని తెలుపునట్టి కథనాలన్ని కేవలం అంచనా ప్రాయమైన కథనాలే. ఆ కథనాలలో ఉల్లేఖులు అసలు వయస్సును మర్చిపోవచ్చును. లేదా తరువాత వచ్చునట్టి ఉల్లేఖులు తమ వైపు నుండి ఆయా కథనాలలో హెచ్చుతగ్గులు చేసి ఉండవచ్చును. జీవిత మరియు చారిత్రాత్మక గ్రంథాలను పు:న పరిశీలించి చూసినచో హజ్రత్ ఆయిషా రజికు వివాహం నాటికి సాధారణముగా ఖురైష్‌లు తమ కుమార్తెల వివాహం చేయునట్టి వయస్సుకూ తప్పకుండా చేరి ఉండవచ్చునని ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. ఈ వివాహం ఆ నాటి అరబ్ సమాజంలో ఒక ప్రత్యేకతను సంతరించుకోనుటకు మినహాయింపును పొందలేదు. ఈ వివాహంపై ఎలాంటి అభ్యంతరాలు కూడ వెలువెత్తలేదు. దాంభికులు గాని, అన్యారాధులు గాని ఆరోపణలు చేయడానికి, హేళన చేయడానికి, ఆశ్చర్యపోవడానికి, వ్రేలు ఎత్తి చూపడానికి ఇందులో ఎలాంటి అవకాశం లేకుండెను.

(తదుపరి సంచికలో మరో ప్రశ్న)

❖❖❖❖❖

ప్లేగ్ వ్యాధి స్వయముగా తీవ్రమైన దైవ ఉక్రోశమే గాని అంతకు మించిన మరో ఉక్రోశము కూడ గలదు. అది మరో దైవ ఉక్రోశము. అది ఈ ప్లేగ్ వ్యాధి కన్న భయంకరమైనది. మహిళలైనను, పిల్లలైన వేరు చేయబడుతారు. గృహాలను వదిలి వేయాలని ఆదేశించబడుతుంది. ఆ వ్యాధిని మరియు అప్పటి చట్టాన్ని ఊహించుకున్నచో నా మనస్సు తీవ్ర బాధకు గురవుతుంది. తహాజ్జుద్ నమాజ్‌లో నేను ఆ వ్యాధి గురించి దుఆ చేయగా, ఇన్నల్లాహ్ లా యుఘయ్యిరు మా బి ఖౌమిన్ హత్తా యుఘయ్యిరూ మా బి అన్‌ఫుసిహిం అని దైవవాణి అందినది. కావున బహుశా నా ఆలోచనలు గతంలో అవతరించిన దైవవాణి వైపు " ఓ పిడుగు ఆకాశం నుండి పడకుము అని ఎవరు అనగలరు" మళ్ళుతున్నాయి.

నేను మీకు తెలియజేయునదేమనగా, ఏదేని కష్టము రాక ముందే దుఆలు చేయువారిని, అస్తాఘ్‌ఫార్‌లు చేయువారిని, దాన ధర్మాలు చేయు వారిని అల్లాహ్ తాలా కరుణించును. దైవ ఉక్రోశము నుండి కాపాడును. నా ఈ ఉపదేశాలను కథలుగా భావించకుము. నేను దేవుని సహాయంతో తెల్పుచున్నాను. మీ స్థితిగతులను పరిశీలించుకోండి. మీరు కూడ దుఆలు చేస్తూ మీ మిత్రులకు కూడ దుఆలు చేయమని తెలియజేయండి. దైవ ఉక్రోశమునకు, తీవ్ర కష్టాలకు అస్తాఘ్‌ఫార్ ఒక శరణము వలే పని చేయును. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేశాడు. మా కాన అల్లాహు ముఅజ్జిబహుం వ హుం యస్తఘ్‌ఫిరూన్ (అన్ఫాల్: 34) అందుకే ఒకవేళ మీరు ఆ దేవుని ఉక్రోశం నుండి కాపాడబడాలని భావించినచో అధికముగా అస్తఘ్‌ఫార్‌లు చేయండి. (మల్ఫూజాత్)

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


**నూరుల్ ఇస్లాం శాఖ:**

అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

(తరువాయి భాగం)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 6 గంటలకు మస్జిద్ బైఅతున్నూర్‌కు వచ్చి ఫజర్ నమాజ్ చదువించారు. నమాజ్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు. ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయానికి వెళ్ళి ఉత్తరాలు వాటి ప్రత్యుత్తరాలు మరియు నివేధికలు పరిశీలించి వాటికి చెందిన మార్గదర్శకాలు, సూచనలు ఇస్తూ హుజూర్ అన్వర్ గారు తమ కార్యాలయ బాధ్యతలు చేపట్టసాగారు.

కుటుంబాల పరిచయాలు:

కార్యక్రమము ప్రకారం ఉదయం 11 గంటలకు, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినిస్రిహిల్ అజీజ్ గారు బైఅతున్నూర్ చేరుకొని వివిధ కుటుంబాలతో భేటి మరియు పరిచయాలకు అనుమతినిచ్చారు. కావున నేటి ఉదయపు వేళ 37 కుటుంబాలకు చెందిన 140 మంది సభ్యులకు తమ ప్రియతమ నాయకుని మర్యాధ పూర్వకముగా కలుసుకొను భాగ్యము లభించినది. ప్రతి కుటుంబీకులు కుటుంబ సమేతముగా హుజూర్ అన్వర్ గారితో కలసి ఫోటో దిగు భాగ్యమును పొందినారు. ఆ సందర్భములో హుజూర్ అన్వర్ గారు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులను బహూకరించారు. పిన్న వయస్సు బాల బాలికలకు చాక్లెట్‌లు ఇచ్చారు. హుజూర్ గారిని కలుసు కొనుటకు వచ్చిన ఈ కుటుంబాలు హోలెండ్ జమాఅత్‌కు చెందిన వివిధ ప్రాంతాలకు చెందినవి.

నేడు హుజూర్ గారిని కలుసుకున్న కుటుంబాలలో అధికులు పాకిస్తాన్ నుండి హోలెండ్‌కు వలస వచ్చి నివాసం ఏర్పర్చుకున్నవారే. వీరు తమ జీవితంలో మొదటి సారి తమ ప్రియతమ నాయకుడిని కలుసుకొను భాగ్యమును పొందినారు. వారందరికి వారి జీవితంలో నేటి రోజు ఎంతో శుభప్రదమైనదని, తమ ప్రియతమైన నాయకుడిని అతి సమీపంలో నుండి చూచునట్టి భాగ్యము లభించదని వీరందరు ఎంతో సంతోషించారు. వారు తమ నాయకుని వద్ద గడిపిన ఆ కొన్ని క్షణాలు వారి జీవితం మొత్తానికి ప్రాణాధారముగా నిలిచాయి. వారిలో ప్రతి ఒక్కరు శుభములను తమతో పాటు తీసుకుంటూ బయటికి వచ్చారు. ప్రతి ఒక్కరు తమ ప్రియతమ నాయకుని ఆశిర్వాధములు పొందారు, మనస్సు తృప్తిని పొందారు, చూడాలనే ఆత్రుతతో కూడిన దాహాన్ని సేద తీర్చుకున్నారు. ఆ కొన్ని శుభప్రదమైన క్షణాలే వారి సేదను శాశ్వతముగా తీర్చాయి.

ఒక కుటుంబీకులు హుజూర్ అన్వర్ గారిని కలుసుకొని బయటికి వచ్చినప్పుడు వారి పిల్లల కన్నులలో కన్నీరు కారుచుండెను. ఆనందభాష్పాలు రాలుచుండెను. హుజూర్ అన్వర్ గారు ఇచ్చిన పెన్నులు చేతులో పట్టుకొని ఉన్నారు. ఆ కన్నీరు వారి కొరకు జీవితం. అవే జీవితపు పానియం. వాటి ద్వారానే వారి ఆధ్యాత్మికతతో పాటు, ప్రాపంచికత కూడ చక్కదిద్దును. ఆ కన్నీరు, ఆ శభప్రదమైన క్షణాలు వారి హృదయంలో పదిలపర్చుకొని తాము తమ జీవిత పరమార్థమును పొందామని, వారి సంతానం కూడ ఆ శుభముల నుండి ప్రయోజనం పొందినదని భావించారు.

ఈ కార్యక్రమము మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినిస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

అల్‌మేరే నగరంలో "మస్జిద్ బైతుల్ ఆఫియత్ " ప్రారంభోత్సవం.

నేటి కార్యక్రమములో భాగముగా అల్ మేరా నగరంలో మస్జిద్ బైతుల్ ఆఫియత్ ప్రారంభోత్సవము ఉండెను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు సాయంత్రం 4:30లకు తమ నివాసం నుండి బయటికి వచ్చారు. ఆ తరువాత నన్ స్పేయిట్ నుండి అల్ మేరే నగరానికి బయలు దేరినారు. నన్ స్పేయిట్ నుండి అల్ మేరే నగరానికి మధ్య దూరం 50 కిలో మీటర్లు.

అల్మేరే నగరం ఫ్లేవోలాండ్ రాష్ట్రంలో గలదు. ఈ నగరాన్ని 1971లో సముద్రపు ఒక అంచును మట్టితో నింపి జనావాసాలుగా ఏర్పాటు చేయడం జరిగింది. 49 సం॥ క్రితం ఇక్కడ కేవలం సముద్రమే ఉండెను. కాని నేడు అది ఒక అందమైన నగరముగా మార్చబడింది. ఈ నగరంలో సుమారుగా ఒక లక్ష 84వేల మందితో నిండి యున్నది. ఇక్కడి లేస్టడ్ ప్రాంతంలో 2007లో జమాఅత్ స్థాపించబడింది. నేడు జమాఅత్‌కు ఇక్కడ మస్జిద్ నిర్మించుకునే అదృష్టం లభించింది.

సుమారు 50 నిమిషాల ప్రయాణం తరువాత 5:20ని॥లకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుల్ ఆఫియత్ చేరుకున్నారు. జమాఅత్ సభ్యులు స్త్రీలు, పురుషులు ఎంతో ఉత్సాహంతో తమ ప్రియతమ నాయకుడికి స్వాగతం పలికారు. బాలికలు హోలెండ్‌కు చెందిన జాతీయ జెండాను పట్టుకొని, స్వాగతపు పద్యాలు పాడుతూ తమ ప్రియతమ నాయకుడిని స్వాగతిస్తున్నారు. నలువైపుల ఒక ఆనందమైయ వాతవారణం నెలకొన్నది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా కారులో నుండి బయటికి రాగానే అల్ మేరే జమాఅత్ సదర్ గౌ॥ హనీఫ్ అహ్మద్ గారు, సఫీర్ అహ్మద్ సిద్దీఖీ ముభల్లిఘ్ సిల్‌సిలా గారు హుజూర్ అన్వర్ కు స్వాగతం పలికారు. హుజూర్ అన్వర్ తమ చేతిని పైకి ఎత్తుతూ అస్సలాము అలైకుం అన్నారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు మస్జిద్‌లోకి ప్రవేశించే ముఖద్వారపు గోడకు అమర్చినటు వంటి ఫలకరాయిపై ఉన్నటు వంటి పరదాను ప్రక్కకు జరిపి ఆ తరువాత దుఆ చేయించారు. దుఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్‌లో ఉన్నటు వంటి పురుషుల భాగంలోకి చేరుకున్నారు. ఆ తరువాత నమాజ్ జుహర్ మరియు అసర్‌లను కలపి చదువించారు. అలా ఆ విధముగా ఆ మస్జిద్ యొక్క ప్రారంభోత్సవం జరిగింది.

నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు గ్రంథాలయపు ప్రాంగణములోకి చేరుకొని ప్రెస్ కాన్ఫరెన్సను ప్రారంభించారు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బనస్రిహిల్ అజీజ్ గారు రాకముందే ఎలాక్ట్రానిక్, ప్రింట్ మీడియా, సోషల్ మీడియాకు చెందిన ప్రతినిధులు గ్రంథాలయ ప్రాంగణంలోకి చేరుకొని హుజూర్ గారి రాక కోసం ఎదురు చూడసాగారు.

ప్రెస్ కాన్ఫరెన్స్:

నేటి ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో హోలెండ్‌కు చెందిన జాతీయ పత్రిక డె వాల్క్ స్కారంట్ ప్రతినిధి, రిజనల్ ఆన్‌లైన్ పత్రిక జోల్లే న్యూస్‌కు చెందిన ప్రతినిధి, ప్రాంతీయ టీ.వి చానల్ ఓమ్‌రోప్ ఫ్లేఓలాండ్‌కు చెందిన జర్నలిస్ట్ మరియు యూరో టైమ్స్ బెల్జియమ్ ప్రతినిధులతో పాటు ఇతర అన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

అందరి కన్న ముందుగా డె వాల్క్ స్కారంట్ ప్రతినిధి అయినా మిష్టర్ బెన్ వాన్ రైజ్ గారు అల్మేరే మస్జిద్ ప్రారంభోత్సవంను పురస్కరించుకొని అభినందనలు తెల్పారు. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు వారికి కృతజ్ఞతలు తెల్పినారు. ఆ తరువాత ఆ పాత్రికేయుడు ఈ విధముగా ప్రశ్నించెను. పాకిస్తాన్‌లో అహ్మదియ్య జమాఅత్‌కు మస్జిద్ నిర్మించడం సాధ్యమవుతుందా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధాన మిచ్చారు. ఇస్లామీయ సాంప్రదాలను పోలినట్టి ఏ పనినైన చేయుటకు పాకిస్తాన్ చట్టాలు మాకు అనుమతిన్వివవు. అందుకే అక్కడి చట్టాల ప్రకారం మేము పాకిస్తాన్‌లో మస్జిద్‌లను నిర్మించలేము. అంతేగాకా ఈ చట్టము రూపొందించుటకు ముందు నిర్మించినటు వంటి మస్జిద్‌లను కూడ నేడు మేము మస్జిద్ అని పిలువకూడదు.

ఆ పాత్రికేయుడే మరల ఇలా ప్రశ్నించెను: పాకిస్తాన్‌లో గత సంవత్సరం నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ నూతన ప్రభుత్వం అల్పాసంఖ్యాక మతస్థులకు ప్రయోజనం చేకూర్చవచ్చునని అనేకులు భావిస్తున్నారు. మరి కొందరు ఈ ప్రభుత్వం ఏ పనిని చేయాలన్న సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. ఎందుకనగా ఈ ప్రభుత్వాన్ని సమర్థించువారు అల్పా సంఖ్యాక మతస్థులకు వ్యతిరేకభావాలను కల్గి ఉన్నారని అంటున్నారు. కావున ఇప్పుడున్న ప్రభుత్వం మరియు పాకిస్తాన్‌లో మత స్వాతంత్ర్యమును గూర్చి మీ అభిప్రాయము ఏమిటి?.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా

AL ISLAM
Al Islam - Official website of Ahmadiyya Muslim Community

AhmadiPedia.ORG is an official publication of the Worldwide Ahmadiyya Muslim Jamaat, edited and managed by the Ahmadiyya Archive & Research Centre.
AHMADIPEDIA
Search

mta INTERNATIONAL
WATCH LIVE
for children's classes, friday sermons, and more

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 16, SEP 2021 Issue No. 37.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

సమాధానమిచ్చారు: ఒకవేళ మీరు పాకిస్తాన్ ప్రజల మనోభావాలను చూసినచో పాకిస్తానీయులు గొప్ప ధార్మిక వేత్తలని భావిస్తున్నట్లుగా మీరు గుర్తించెదరు. ఈ కారణం చేతనే పాకిస్తాన్ ప్రజలు పేరు మోసిన ఉలామాలు లేదా మౌల్వీలను అనుసరిస్తున్నారు. మస్జిద్‌ల పీఠాధి పత్యం ఉన్నటువంటి ఈ మౌల్వీల చేతిలో వాస్తవానికి ఎలాంటి రాజకీయ శక్తి లేకున్నను వారు తలచుకున్నచో ప్రజలను రోడ్లపైకి తీసుకరాగలరు. అందుకే అక్కడ ఏ పార్టి అధికారంలోకి వచ్చినను వారు ముందుగా లెబరల్ అని ప్రకటించుకున్నప్పటికి ఆయా ప్రభుత్వాధికారులు మౌల్వీలకు భయపడు తుంటారు. ఎందుకనగా మౌల్వీలు తలచుకున్నచో ప్రభుత్వాలకు వ్యతిరేకముగా ప్రజలను రోడ్లపైకి తీసుకరాగలరు. అందుకే మౌల్వీల భయం ఉన్నంత వరకు వారు అనుకున్నది ఏదియును సాధించలేరు.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించాడు. మీరు పాకిస్తాన్ వెళ్ళగలరా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. హాc నేను పాకిస్తాన్‌కు వెళ్ళ గలను, కాని అక్కడ పూర్తిగా మౌనంగా ఉండాలనే నిబంధనతో వెళ్ళగలను. అక్కడి వెళ్ళినచో నేను ముసల్మానుడిని అని ప్రకటించుకోకూడదు. అంతేగాకుండా ఇస్లామీయ బోధనలకు చెందిన ఏ పనిని నేను చూయకూడదు. కావున అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌కు ఒక మార్గదర్శకుడిగా నేను ఆ దేశానికి వెళ్ళలెను. ఒకవేళ అక్కడి చట్టాలకు లోబడి నేను మౌనంగా ఉండవలసి వచ్చినచో నేను అక్కడికి వెళ్ళి ఏం ప్రయోజనము?.

మరల ఆ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. అక్కడి పరిస్థితులను మెరుగు పర్చుటకు మీ దృష్టిలో ఏమైన విధానాలు ఉన్నాయా?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లు సమాధాన మిచ్చారు. అహ్మదీయులను ముస్లిమేతరులుగా ప్రకటించు చట్టం ఆ దేశంలో ఉన్నంత వరకు, ఆ చట్టం ఏ మంటున్నదనగా, చట్టం ప్రకారముగా, రాజాంగ బద్ధముగా, అహ్మదీయులు ముస్లింలు కారు. మరియు ఆ చట్టానికి జియా ఉల్ హఖ్ మార్షల్ చట్టము రెజీమ్ తోడైనది. దీని వలన ఆక్కడి చట్టం ఇంకా కఠినముగా మారింది. అక్కడ మేము అస్సలాము అలైకుం అనకూడదు, మా మస్జిద్‌లను మస్జిద్ అని పిలువకూడదు. నేను ముందుగా తెల్పినట్లుగా అక్కడ ఏ విధముగాను, ఏ సంకేతముగాను తాను ముసల్మానుడిని అనే భావాలను బహిర్గతం చేయకూడదు. అందుకే ఇలాంటి చట్టాలు ఉన్నంత వరకు అక్కడ అభివృద్ధి చెందుతుందనే నమ్మకాన్ని ఏ విధముగాను కల్గి ఉండలేము. ప్రస్తుతం ఉన్నటువంటి ఏ రాజకీయ పార్థికి గాని, లేదా ప్రభుత్వానికి గాని ఆ చట్టాన్ని రద్దు చేసే ధైర్యం లేదు.

ఆ తరువాత రిజనల్ ఆన్‌లైన్ పత్రిక జ్వెల్లో న్యూస్ పాత్రికేయుడు గౌ॥ రేన్ తునింగా గారు ఈ విధముగా ప్రశ్నించారు. ఇక్కడ హాలెండ్‌లో ఉన్నటు వంటి అహ్మదీయులను గూర్చి మీ అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. ఇక్కడ హాలెండ్‌లో ఉన్నటు వంటి అహ్మదీయులలో అధికులు రాజకీయ పరంగా ఆశ్రయం పొందుటకు వచ్చినవారే. అనగా పాకిస్తాన్ నుండి ఈ దేశానికి వలస వచ్చినవారే. వీరే గాకుండా మరి కొందరు సెరినామ్‌కు చెందిన అహ్మదీయులు కూడ ఉన్నారు. వీరు గతంలో డచ్ కాలని వలన ఇక్కడికి వచ్చారు. కాని ఎక్కువ మంది అహ్మదీయులు మాత్రం పాకిస్తాన్ నుండి వచ్చి ఇక్కడ ఆశ్రయం పొందిన వారే. మొత్తానికి అహ్మదీయులు ఇక్కడికి రావడానికి గల ముఖ్య కారణం ఇక్కడి ప్రభుత్వం మాకు మా ధార్మిక భావ స్వేచ్ఛను కల్పించాయి. ధార్మిక విధానాలపై ఆచరించుటకు, ఇక్కడ తమ మత ప్రచారం చేసుకొనుటకు అనుమతినిచ్చింది. ప్రస్తుతం ఇక్కడ ఉన్నటు వంటి అహ్మదీయులలో అనేకులు పాకిస్తాన్‌కు చెందినవారే. ఇక భవిష్యత్తును విషయంనకు వచ్చినచో అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలను ప్రజలకు పరిచయం చేస్తూ, ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను వ్యాపింపజేయు ఉద్దేశంతో అవతరించారు. ఆ స్వచ్ఛమైన బోధనలు ప్రేమా, శాంతి, సౌభ్రాంతుత్వం. ఈ ఆంశాలపైనే మేము ప్రచారం చేస్తుంటాము. ఈ కారణం చేతనే కొన్ని సందర్భాలలో కొంత మంది డచ్ వారు కూడ జమాఅత్‌ను స్వీకరిస్తుంటారు. ఒక విధముగా చూసినచో ఇప్పుడు ఉన్నటు వంటి హాలెండ్ జమాఅత్‌కు అధ్యక్షులు కూడ డచ్ దేశానికి చెందినవారే.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు: ధార్మిక విషయంలో ఎలాంటి ఒత్తిడి లేదని పవిత్ర ఖుర్ఆన్ బోధిస్తుంది. మరోవైపు ఏది మంచిది, ఏది చెడ్డది అనే విషయాన్ని ప్రజలకు విడమర్చి చెప్పమని ఆదేశిస్తుంది. ఒక ధార్మిక సంస్థ సభ్యుడిగా, ఒక ధార్మిక వ్యక్తిగా మేము మా ధర్మమును గూర్చి ప్రచారం చేయడం మా బాధ్యత. నచ్చిన వారు ఈధర్మమును స్వీకరించవచ్చును. ప్రజలు స్వీకరించెదరనే నమ్మకం మాకు ఉంది. కేవలం హాలెండ్‌లోనే కాదు. పూర్తి పశ్చిమ దేశాలకు చెందిన ప్రజలు తప్పకుండా స్వీకరించెదరు, వీరు కానిచో వీరి వారసులు లేదా వారి వారసులు ఇస్లాంను స్వీకరించెదరు. ప్రజలు ఇస్లాంను స్వీకరిస్తారనే విషయంలో, తమ నిజమైన సృష్టికర్త సాన్నిహిత్యం పొందుటకు వచ్చెదరనే నమ్మకం మాకు ఉంది.

వారి తరువాత మరోక ప్రాంతీయ టీ.వి చానల్ ఓమ్ రోప్ ఫ్లేఓలాండ్‌కు చెందిన పాత్రికేయుడు గౌ॥ మెన్నో హెూనేబర్ గారు ఇట్లు ప్రశ్నించెను. ఈ రోజు మీకు చాలా ఆనందకరమైన రోజై ఉండవచ్చును?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానమిచ్చారు. మీరు నిజమే చెప్పారు. మేము ఏ రోజు మస్జిద్ ప్రారంభోత్సవం చేసిన కూడ ఆ రోజు మాకు చాలా ఆనందమయముగా ఉంటుంది. నేటి ప్రసంగంలో కూడ నేను ఈ మస్జిద్ ప్రారంభోత్సవంను గూర్చి నా భావాలను, అభిప్రాయాలను వెల్లడించాను.

మరల ఈ పాత్రికేయుడే ఈ విధముగా ప్రశ్నించెను. మీరు మస్జిద్‌ను పూర్తిగా సందర్శించారా?. మస్జిద్‌ను గూర్చి మీ అభిప్రాయమేమిటి?. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా సమాధానము నిచ్చారు. ఇప్పటి వరకు నేను ఈ నిర్మాణాన్ని పూర్తిగా సందర్శించలేదు. నేను కేవలం పైన ఉన్నటు వంటి మస్జిద్ ప్రాంగణంలోకే వెళ్ళాను. ఆ ప్రాంగణం చాలా బాగుంది. మొత్తానికి మా సదుపాయాల దృష్ట్యా మేము చాలా పెద్ద మస్జిద్‌ను నిర్మించలేము. పైగా కౌన్సిల్ కూడ మాకు పెద్ద మస్జిద్‌ను నిర్మించుటకు అనుమతినిచ్చేవారు కాదు. మేము ఈ ప్రాంతములో మస్జిద్ నిర్మాణం ప్రారంభించినప్పుడు మా జమాఅత్ సభ్యుల సంఖ్య తాలా తక్కువగా ఉండెను. కాని ఈ సంఖ్య పెరుగుతుందనే విషయం నాకు ఇక్కడికి వచ్చిన తరువాతే తెలిసింది. కావున ఒకవేళ అందరు ఇక్కడే ఏకమైనచో బహుశా సామూహిక నమాజ్ కొరకు ఈ మస్జిద్ సరిపోక పోవచ్చును. మొత్తానికి మస్జిద్ మాత్రం చాలా అందముగా ఉన్నది. ప్లానింగ్ ప్రకారముగా కూడ బాగుంది. ఈ మస్జిద్ మీకు ఎలా అనిపిస్తుంది? ఈ మస్జిద్ మీ ఆర్కటెక్చర్ డిజైన్‌కు అనుగుణముగా ఉందా ? అనే మీ ప్రశ్నలకు బహుశా నేను సమాధానము ఇవ్వ వలసి ఉండాలి అనుకుంటాను.

## 126 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 126వ జల్సా సాలాన ఖాదియాన్‌ను దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించుకొనుటకు అనుమతినిచ్చారు. కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు సంకల్పశుద్ధితో ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యమును కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు కూడ ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియా, ఖాదియాన్)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz